# నాణ్యమైన విద్యుత్ అందిస్తాం



**భీమవరం-నవభూమి :** విద్యుత్ సరఫరాలో సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు చేపడతాం, ఆయా ప్రాంతాలను డివిజన్ అధికారులు పరిశీలించి చర్యలు తీసుకోవాలని ఆదేశించినట్లు ఏపీఈపీడీసీఎల్ ఎస్ఈ ఆలపాటి రఘునాథబాబు తెలిపారు. జిల్లాలో విద్యుత్ సమస్యల పరిష్కారానికి రూ.170 కోట్ల అంచనాతో ప్రతిపాదనలు చేసినట్లు వివరించారు. అవసరమైతే కొత్త ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపిస్తామన్నారు. ఆంధ్రజ్యోతి శుక్రవారం నిర్వ హించిన ఫోన్‌ఇన్ కార్యక్రమంలో విద్యుత్ వినియోగదా రుల సమస్యలపై ఆయన స్పందించారు. కొన్ని సమస్యల పరిష్కారానికి అప్పటికప్పుడే ఆదేశాలు ఇచ్చారు. మరి కొన్ని పరిశీలించి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.జూ వేసవిలో విద్యుత్ ఇబ్బందులతో నరకం చూస్తున్నాం. ఐదేళ్లుగా లోఓల్టేజ్ సమస్య ఉంది. తణుకు పట్టణంలో సుదర్శన్ నగరంలో సమస్య పరిష్కరించాలి.ఎస్ఈః అధికారులను పంపించి సమస్యకు కారణాలు తెలుసుకుని సమస్యకు పరిష్కారం చేస్తాం.మారుతీ నగర్ కాలనీలో చిన్న పార్కు బయట ఉన్న ట్రాన్స్‌ఫార్మర్‌ను పార్క్‌లోకి ఎందుకు మారుస్తున్నారు.ఎస్ఈః అధికారులతో మాట్లాడతాం. ట్రాన్స్‌ఫార్మర్ మార్పుకు గల కారాణాలు తెలుసుకుని తెలియజేస్తాం.సత్యనారాయణపురం ఏరియాలో వీధిలైట్లు వెలగడం లేదు.. రాత్రి పుట ఇబ్బందిగా ఉంటుంది. విద్యుత్ సరఫరా ఇబ్బందులతో మోటార్లు కాలిపోతున్నాయి.ఎస్ఈః విద్యుత్ లైన్ మార్పులపై తక్షణ చర్యలకు ఆదేశిస్తాం. ఓల్టేజీ ఎక్కువ ఎందుకు వస్తుందో పరిశీలించి సమస్య పరిష్కారానికి చర్యలు చేపడతాం.లోఓల్టేజీ సమస్యతో ఇబ్బంది పడుతున్నాం. ప్రభుత్వం మారినా సమస్య పరిష్కారం కాలేదు.ఎస్ఈః లోఓల్టేజీ సమస్యకు కారణాలు పరిశీలించి పరిష్కారానికి చర్యలు చేపడతాం.పెద తాడేపల్లిలో ట్రాన్స్‌ఫార్మర్ అపహరించారు. కొత్త ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయలేదు.

## అప్పుల బాధతో కౌలు రైతు ఆత్మహత్య



**ఎమ్మిగనూరు, ఏప్రిల్ 26 (నవభూమి):**అప్పుల బాధ భరించలేక కౌలు రైతు ఆత్మహత్య చేసుకున్న ఘటన చోటుచేసుకుంది. వివరాలలోకి వెళితే నందవరం మండల పరిధిలోని ముగతి గ్రామానికి చెందిన బోయ గుంటన్న కుమారుడు బోయ రంగన్న (55) ఆరు ఎకరాల పొలాన్ని కౌలు చేసుకుంటూ పత్తి,మిరప,ఉల్లి తదితర పంటలు వేసుకున్న జీవనం సాగిస్తున్నాడు రెండు,మూడు సంవత్సరాలగా పంటలు సరిగ్గా పండాక సుమారు 20 లక్షల రూపాయలు అప్పు కావడం తో అప్పుల భారం తట్టుకోలేక ఏప్రిల్ 24 న గురువారం సాయంత్రం పొలంలో పురుగులు మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడగా ఆ సమయంలో అక్కడున్న వ్యవసాయ కూలీలు గమనించి ఎమ్మిగనూరు ప్రభుత్వాసుపత్రికి తరలించగా పరిస్థితి విషయంగా ఉండడంతో మెరుగైన వైద్యం కోసం కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా శుక్రవారం అర్ధరాత్రి చికిత్స పొందుతు మరణించడం జరిగింది.మృతుడు రంగన్న కు భార్య శాంతమ్మ,ఇద్దరు కూతుర్లు ఒక కొడుకు ఉన్నారు.మృతుడు కుటుంబాని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.

## పహల్గాం ఉగ్రవాద దాడిలో అమరులైన వారి ఆత్మకు శాంతి కలగాలని ఏఎస్ఆర్ స్టేడియంలో మౌన ప్రదర్శన





**దెందులూరు ఏప్రిల్ 26 నవభూమి :**ఏలూరు స్థానిక అల్లూరి సీతారామరాజు స్టేడియంలో మార్నింగ్ వాకర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పహల్గాం ఉగ్రవాద దాడిలో అమరులైన వారికి మౌనం పాటించడం,వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని దేవుని ప్రార్థిస్తూ స్టేడియం వాకర్స్ పెద్దలు కులమతాలకు అతీతంగా భారత ప్రభుత్వం తీసుకునే చర్యలను సమర్థించాలని సూచించారు.ఈ సందర్భంలో పాల్గొన్న సభ్యులందరూ భారత్ మాతాకీ జై,పాకిస్తాన్ డౌన్ డౌన్ అని నినదించారు.ఈ నేపథ్యంలో అధిక సంఖ్యలో వాకర్ సభ్యులు,వాకర్స్ గౌరవ అధ్యక్షుడు అక్బర్,అధ్యక్షులు పత్తిపాటి నాగ విగ్నేశ్వరరావు,సెక్రెటరీ విశ్వనాథం మాధవరావు,ట్రెజరర్ కొమ్మా నాగరాజు,మహిళా వాకర్ అధ్యక్షురాలు మేరీ మాణిక్యం,సెక్రెటరీ రామ సత్యవతి,జల్లా వీరభద్ర,ఎస్ కె లాల్ సాహెబ్,తెలుగుదేశం సీనియర్ నాయకులు జంపా సూర్యనారాయణ రావు,మేడపల్లి ఏసుబాబు తదితరులు పాల్గొన్నారు.

## విజయాంజనేయ స్వామి ఆలయ అభివృద్ధి పనులు ప్రారంభం



**మాడుగుల ఏప్రిల్ 26 నవభూమి :**మాడుగుల : మండల కేంద్రం మాడుగుల లో స్థానిక గాంధీ పార్క్ వద్ద వేంచేసియున్న శ్రీ శ్రీ శ్రీ విజయాంజనేయ స్వామి వారి ఆలయ అభివృద్ధి పనులు శనివారం భీమా ప్రతినిధి పాలకుర్తి సురేష్ ఆధ్వర్యం లో నిర్వహించారు.ఆలయ అభివృద్ధి లో భాగంగా సుమారు 5 లక్షల రూపాయలు , భక్తుల సహకారం తో ఆలయానికి గోపురం తో పాటు , కోదండ రాముని సెట్టు తో కూడిన ఆర్చ్ నిర్మాణం కూడా ఏర్పాటు చేయాలని ఆలయ ప్రతినిధులు నిర్ణయించారు.ఆలయ గోపురానికి , కోదండ రాముని సెట్టు తో కూడిన ఆర్చ్‌కి గ్రామస్తులు , దాతలు సహకారం అందించాలని ఆలయ కమిటీ ప్రతినిధి నాగోజీ శ్రీనివాసరావు తెలిపారు.

## మట్టి నమూనాలు సేకరణ

### మండలంలోని 1390 మట్టి నమూనాల సేకరణే లక్ష్యం

**మాడుగుల ఏప్రిల్ 26 నవభూమి :**మాడుగుల : మండలంలోని 1390 మట్టి నమూనాల సేకరణకు ప్రభుత్వం లక్ష్యం గా పెట్టినట్లు మండల వ్యవసాయ అధికారి ఎం.వాసుదేవరావు శుక్రవారం తెలిపారు. మండలం లోని భూసార పరీక్షలు నిమిత్తం జరుగుతున్న మట్టి నమూనా సేకరణ కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యం సాధించే దిశగా అడుగులు ముందుకు వేస్తున్నట్లు తెలిపారు.ఈ లక్ష్యాన్ని ఛేదించే దిశగా రైతు సేవా కేంద్రాల ప్రతినిధులు రైతుల పొలాల్లో మట్టి నమూనా లను సేకరిస్తున్నట్లు ఆయన తెలిపారు..



### కరువు జిల్లాను ఆదుకుంటున్న ఆర్డిటి సంస్థకు

# కేంద్ర ప్రభుత్వం ఎందుకు అడ్డుకట్ట వేస్తోంది?

- ◆ ఆర్డిటి సంస్థకు వచ్చే విదేశీ నిధులకు కేంద్రం అనుమతి నిరాకరణ
- ◆ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో సేవలందిస్తున్న సంస్థ
- ◆ కేంద్ర ప్రభుత్వ ప్రతినిధులను పలుమార్లు కలిసిన మంచో ఫెర్రర్
- ◆ రాష్ట్రంలో ఉన్న ఎన్డీఏ కూటమి ప్రభుత్వం స్పందించదా ?





**అనంత పురం బ్యూరో ఏప్రిల్ 26 నవభూమి :**అనంతపురం జిల్లా అంటే కరువు జిల్లా. భారతదేశంలోని కరువు జిల్లాల్లో రెండవ జిల్లాగా గుర్తింపు పొందిన జిల్లా అనంతపురం జిల్లా. అత్యల్ప వర్షపాతం నమోదయ్యే జిల్లాగా గుర్తింపు పొందింది. గత 60 సంవత్సరాల క్రితం కరువుతో అనంతపురం జిల్లా ప్రజలు తల్లడిల్లి పోతున్న సమయంలో ఈ జిల్లాను అభివృద్ధి చేయాలనే సంకల్పంతో 1969 సంవత్సరంలో స్పెయిన్ దేశానికి చెందిన విన్సెంట్ ఫెర్రర్ అనంతపూర్ జిల్లాలో ఆర్డిటి సంస్థను ఏర్పాటు చేశారు. స్పెయిన్ దేశం నుంచి 1952 సంవత్సరంలో మహారాష్ట్రలోని నాసిక్ జిల్లా మన్మాడు ప్రాంతానికి వచ్చి ఆ జిల్లాలో ఎన్నో విప్లమాత్మక మైన మార్పులు తీసుకురాడానికి విన్సెంట్ ఫెర్రర్ ఎంతో కృషి చేశారు. వ్యవసాయ రంగంలో అనేకమైన మార్పులు తీసుకొచ్చి అక్కడి ప్రజలను రైతులను అభివృద్ధి పరుస్తున్న సమయంలో విన్సెంట్ ఫెర్రర్ కు అక్కడ ప్రాంత వాసులు మతోన్మాది గా ముద్ర వేశారు. కులం మతం కంటే ప్రజాసేవ గొప్పది అని నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడిన విన్సెంట్ ఫెర్రర్ క్రిస్టియానిటీ మతానికి కూడా స్వస్తి పలికి ప్రజలందరూ ఒకటేనని ప్రజాసేవే గొప్పదని పేద ప్రజల జీవితాల్లో వెలుగులు నింపడానికి విన్సెంట్ ఫెర్రర్ ఎంతో కృషి చేశారని చెప్పవచ్చు. 1969 సంవత్సరంలో ఆర్డిటి సంస్థ ఏర్పాటుచేసి అనంతపురం జిల్లాలో విద్య, వైద్యానికి ప్రాధాన్యత ఇస్తూ జిల్లాలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు. గత 56 సంవత్సరాల నుంచి ఆర్డిటి సంస్థ వ్యవస్థాపకులు విన్సెంట్ ఫెర్రర్ తోపాటు అన్నే ఫెర్రర్ ఆయన తనయుడు మంచో ఫెర్రర్ సతీమణి విశాల ఫెర్రర్లు అనంతపురం జిల్లా నే కాకుండా ఆంధ్రప్రదేశ్ లోని కర్నూలు, కడప, చిత్తూరు, శ్రీశైలం తెలంగాణలోని వరంగల్, ఖమ్మం తదితర జిల్లాల లో ఆర్డిటి సంస్థ సేవలను విస్తరించారు. అనంతపురం జిల్లాలో కుల మతాలకతీతంగా సేవా కార్యక్రమాలు అందజేస్తూ ముందుకెళ్తున్న ఏకైక సంస్థ ఆర్డిటి సంస్థ. అనంతపూర్ జిల్లాలో బత్తలపల్లి, కనేకల్లు, కళ్యాణ్ దుర్గం ప్రాంతాల్లో మూడు హాస్పిటల్స్ లో 611 పడకల గదులను ఏర్పాటుచేసి పేద రోగులకు వైద్యం చేస్తున్నారు. ఏడాదికి 8 .5 లక్షల మంది అవుట్ పేషెంట్లకు, 60,000 వేల మంది ఇన్ పేషెంట్లకు వైద్య సేవలు అందిస్తున్నారు. ఇతర దేశాల నుంచి వచ్చే విధులతో పాటు కేంద్ర ప్రభుత్వం నుండి వచ్చే నిధులను కూడా కేంద్ర ప్రభుత్వం నిలిపివేసినట్లు సమాచారం అందుతోంది. ఏడాదికి సగటున 500 కోట్లు బడ్జెట్ ఆర్డిటి సంస్థకు నిధులను విడుదల చేస్తున్న సమయంలోఫారిన్ కంట్రీస్ యాక్ట్ కింద అనుమతిని నిలిపివేస్తూ కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. దీంతో అనంతపురం జిల్లాతో పాటు వివిధ జిల్లాలలో చేస్తున్న వెల్ఫేర్ స్కీములతో పాటు అభివృద్ధి కార్యక్రమాలకు నిధులు రాకపోవడంతో విద్య వైద్య రంగం తో పాటు మహిళా సాధికారత, గృహ నిర్మాణాలకు, చెక్ డ్యాం లు గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పించడానికి ఆర్డిటి సంస్థ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు సమాచారం అందుతోంది. అలాగే అనంతపూర్ జిల్లాలో గ్రామీణ క్రీడాకారులకు ప్రత్యేకంగా స్టేడియం ఏర్పాటు చేసి ఎన్నో క్రీడలు ఆడడానికి దోహదపడుతోంది. గత 40 సంవత్సరాల నుంచి స్టేడియంలో భారతదేశానికి చెందిన క్రికెటర్లు ఇతర దేశాలకు చెందిన క్రికెటర్లు ఆర్డిటి స్టేడియంలో మ్యాచ్లు ఆడి అనంతపురం జిల్లా ఖ్యాతిని ఇతర దేశాలకు తెలియజేయడంలో ఆర్డిటి సంస్థ ఎంతో పేరుగాంచింది. అలాగే విద్యార్థులు ఉన్నత చదువులు చదువుకోవడానికి స్కాలర్షిప్లు అందజేస్తూ వారి అభ్యున్నతికి కృషి చేస్తోంది. అనంతపూర్ జిల్లాలో ఇప్పటివరకు పేద బడుగు బలహీన వర్గాలకు దాదాపు లక్ష గృహాలను నిర్మించి పేద ప్రజల కళ్ళల్లో వెలుగులు నింపిన సంస్థ ఆర్డిటి. దేశంలోనే 10 స్వచ్ఛంద సంస్థలు పేరుగాంచినవి ఉంటే అందులో ఆర్డిటి సంస్థ కూడా ఒక పేరున్న సంస్థగా గుర్తింపు పొందింది. సుస్థిర వ్యవసాయాన్ని అందుబాటులోకి తీసుకొచ్చి లక్షల ఎకరాల బీడు భూములను సాగులోకి తీసుకొచ్చి రైతులను ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి ఆర్డిటి సంస్థ ఎంతో కృషి చేస్తోంది. ఆర్డిటి సమస్త చేసిన సేవలను గుర్తించిన ప్రజలు అనంతపూర్ జిల్లాలోని పలు గ్రామాల్లో విన్సెంట్ ఫెర్రర్ విగ్రహాలను ఏర్పాటుచేసి జయంతి, వర్ధంతి కార్యక్రమాలను కూడా పేద ప్రజలు ఎంతో ఘనంగా ప్రతి ఏటా నిర్వహిస్తున్నారు. కుందుర్పి మండలంలో విన్సెంట్ ఫెర్రర్ విగ్రహాన్ని ఏర్పాటుచేసి దేవాలయం కట్టించి నిత్యం పూజలు నిర్వహిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలలో 3505 గ్రామాల్లో ఆర్డిటి సంస్థ విస్తృత సేవలు అందిస్తోంది. వికలాంగులకు ప్రత్యేక పాఠశాలను ఏర్పాటుచేసి నాణ్యమైన విద్యను అందిస్తున్నారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు అనంతపురం జిల్లాతో పాటు ఇతర జిల్లాలలో చేస్తున్న సంస్థకు ఒక మతాన్ని ఆపాదించి విదేశీ నిధులు రాకుండా కేంద్ర ప్రభుత్వం నిధులు నిలిపివేయడం ఎంతవరకు సబబు అని పలువురు ప్రశ్నిస్తున్నారు. మంచి హృదయంతో ఆర్డిటి సంస్థ ప్రతినిధులు అభివృద్ధి కార్యక్రమాలు చేస్తుంటే ఒక మతాన్ని ఆపాదించడం కేంద్ర ప్రభుత్వం నిధులు నిలుపుదల చేయడం పట్ల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంపై ప్రజల లోలోపల రగిలిపోతున్నారు. కేంద్ర ప్రభుత్వంలో ఉన్న బిజెపి, టిడిపి, జనసేన పార్టీలు ఎన్డీఏ కూటమిలో భాగస్వాములుగా ఉన్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చొరవ తీసుకొని ఆర్డిటి విషయంలో కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాల్సిన అవసరం ఎంతైనా ఉందని పలువురు భావిస్తున్నారు. ఆర్డిటి సంస్థను కేంద్రం దెబ్బ కొడితే అత్యంత వెనుకబడిన రాయలసీమ లాంటి అనంతపురం ఉమ్మడి జిల్లాల లాంటి జిల్లాల ప్రజల కడుపు కొట్టినట్లే అవుతుంది. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం వాస్తవ విషయాలు తెలుసుకొని తమ అభిప్రాయాన్ని మార్చుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

### రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌ను

## సెక్షన్ ఫారమ్ 8 కంపెనీగా నమోదు చేసే ప్రక్రియపై చర్చ

◆ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్



**అనంతపురం, ఏప్రిల్ 25 : నవభూమి :**రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ను సెక్షన్ ఫారమ్ 8 కంపెనీగా నమోదు చేసే ప్రక్రియపై శనివారం చర్చ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్, జేఎన్టీయూ విసి, సెంట్రల్ యూనివర్సిటీ వీసీ, కియ ఇండియా, జెఎస్ డబ్ల్యు, తదితర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ టెండర్ ప్రొక్యూర్మెంట్ ప్రక్రియను సమీక్షించి, అవసరమైన దశలను పరిశీలించారు. రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ కు ప్రత్యేక బ్యాంకు ఖాతా తెరవడం అనుకూలంగా నిర్ణయించబడింది. పబ్లిక్-ప్రైవేట్ పార్టనర్షిప్ మోడల్ నమోదు ప్రక్రియపై చర్చ జరిగింది. స్కిల్ డెవలప్మెంట్ డిపార్ట్మెంట్, మెప్మా డిపార్ట్మెంట్, ఇంటర్మీడియట్ ఎడ్యుకేషనల్ ఆఫీసర్, సర్ప్ ఎం ఎస్ ఎం ఈ సపోర్ట్ నుండి మొబిలైజేషన్ మద్దతు అవసరమవుతుందని గుర్తించబడింది. స్కిల్ డెవలప్మెంట్ బృందం మరియు టెక్నికల్ ఎక్స్పర్ట్స్, నాలెడ్జ్ ప్రొఫెషనల్స్తో జతకట్టి కార్పొరేట్ కనెక్షన్స్ను పెంచే ప్రణాళికపై చర్చ జరిగింది. అన్ని సంబంధిత విభాగాలను మెరుగైన సంబంధం మరియు సమన్వయానికి వాట్సప్ గ్రూప్‌ను సృష్టించడం నిర్ణయించబడింది. పరిశ్రమలతో మెమొరాండం ఆఫ్ అసోసియేషన్ ఎం ఓ ఏ ఆర్టికల్స్ ఆఫ్ అసోసి యేషన్ టైప్ చేయడం ఈ సందర్భంగా నిర్ణయించబడింది. బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ సభ్యులతో ఒక కమిటీని ఏర్పాటుచేసి వ్యూహాత్మక నిర్ణయాలను పరిశీలించాలనే ప్రతిపాదన చేయబడింది. సెక్షన్ ఫారమ్ 8 కంపెనీని ఏప్రిల్ 30లోపు నమోదు చేయాలని నిర్ణయించబడింది. సెంట్రల్ యూనివర్సిటీ నుంచి వారి సంస్థలో డ్రోన్ ట్రైనింగ్ ఇవ్వాలనేది ఒక అభ్యర్థన అందింది. మేనేజర్లు, హెచ్ ఆర్ బృందం, ట్రైనర్స్ తదితరుల నుండి స్టాఫ్ నియామకం అత్యవసరం అని గుర్తించబడింది. ఈ కార్యక్రమంలో జేఎన్టీయూ విసి, సెంట్రల్ యూనివర్సిటీ వీసీ, కియ ఇండియా ప్రతినిధి సోమశేఖర్ ఈడి, జెఎస్ డబ్ల్యు, కనకారావు, స్కిల్ డెవలప్మెంట్ అధికారి ప్రతాపరెడ్డి, ఓఎస్డి దీప్తి, తదితర అధికారులు పాల్గొన్నారు.

# చెరువుల మరమ్మతుపై ప్రభుత్వం దృష్టి



**మార్కాపురం-నవభూమి :** మార్కాపురం డివిజన్ లోని చెరువుల పరిస్థితి దయనీయంగా ఉంది. 2019 నుంచి 2024 మధ్య కాలంలో వైసీపీ విధ్వంస పాలనకు డివిజన్‌లోని చెరువులు నిలువెత్తు సాక్ష్యాలుగా నిలుస్తున్నాయి. ఐదేళ్ల పాలనలో ఒక్క చెరువు నిర్వహణకు కూడా నిధులు కేటాయించిన పాపాన పోలేదు. మార్కాపురం డివిజన్ పూర్తిగా వర్షాధారం మీద ఆధారపడిన ప్రాంతం. ఎలాంటి పక్కా నీటి పారుదల వ్యవస్థలు లేవు. రాష్ట్రంలోనే అత్యంత వెనుకబడిన ఇలాంటి డివిజన్‌పై కనికరం కూడా చూపలేదు వైసీపీ ప్రభుత్వం. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతోనే కీలకమైన కొన్ని చెరువులకు ఎస్‌డీఎంఎఫ్ పథకం ద్వారా రూ. 1.52 కోట్ల నిధులు విడుదల చేసింది. అంతేకాక ఓఅండ్‌ఎం ద్వారా డివిజన్‌లోని అన్ని చెరువులకు మరమ్మతులు, కాలువల ఆధునికీకరణ తదితర పనులకు రూ.5.15 కోట్లు కేటాయించింది. ఆయా పనులు త్వరలోనే ప్రారంభంకానున్నాయి.పనులు త్వరగా పూర్తిచేస్తేనే భద్రత మార్కాపురం ఇరిగేషన్ డివిజన్ పరిధిలో మొత్తం 411 చెరువులు ఉన్నాయి. మొత్తం ఆయకట్టు 60,951 ఎకరాలు ఉంది. ఎంఐ (మైనర్ ఇరిగేషన్) కింద 119, పీఆర్ చెరువులు 292 ఉన్నాయి. మార్కాపురం, ఎర్రగొండపాలెం, గిద్దలూరు, కంభం ఇరిగేషన్ సబ్ డివిజన్‌లు ఉన్నాయి. వాటిల్లో ప్రధానమైన 31 చెరువులకు సంబంధించి గత సంవత్సరం అక్టోబరులోనే ఎస్‌డీఎంఎఫ్ స్కీం కింద రూ. 1.52 కోట్లు కేటాయించారు. ఈ పనుల్లో ఇప్పటి వరకూ రూ.కోటి మేర పనులు పూర్తయ్యాయి. ఇంకా రూ.52 లక్షల మేర జరుగుతున్నాయి. ఓఅండ్‌ఎం కింద దాదాపు ప్రతి చెరువుకూ నిర్వహణ పనుల కోసం రూ.5.15 కోట్లు మంజూరయ్యాయి. వాటి ద్వారా చెరువు కట్టల సామర్థ్యాన్ని పెంపొందించడం, అలుగులు, తూములు, కాలువలకు మరమ్మతుల పనులు చేయడం ప్రధానమైనవి. ఇవి త్వరలోనే ప్రారంభం కావాల్సి ఉంది. మే, జూన్‌లలో కూడా వర్షాలు కురిసే అవకాశాలు ఉంటాయి. ఈ లోపుగా పనులు పూర్తి చేస్తే చెరువుల్లో నీరు చేరేందుకు అవకాశం ఏర్పడుతుంది. వర్షాకాలం ప్రారంభమయ్యే నాటికి పనులు పూర్తయితేనే నిధుల విడుదల చేసినందుకు సార్థకత ఉంటుంది. ప్రస్తుతం కేటాయించిన నిధులేకాక త్వరలోనే ఓఅండ్‌ఎం కింద రాష్ట్ర ప్రభుత్వం మళ్లీ నిధులు విడుదల చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు అధికారులు చెబుతున్నారు. ఇప్పటికే ప్రధానమైన చెరువులకు సంబంధించి పెద్దపాటి పనులకు ప్రతిపాదనలు కూడా ఇరిగేషన్‌శాఖ ఉన్నతాధికారులకు పంపారు. గతంతో పోలిస్తే ఇరిగేషన్‌శాఖకు తగినన్ని నిధులు ప్రభుత్వం కేటాయిస్తున్నందున చెరువుల అభివృద్ధి పనులు యంత్రాంగం త్వరగా పూర్తి చేయాల్సి ఉంది.


## రైతులు సబ్సిడీ పనిముట్లకు దరఖాస్తు చేసుకోండి

### నాలుగు మండలాల ప్రజలకు విజ్ఞప్తి
### నియోజకవర్గ ఇన్చార్జ్ ఎన్ రాఘవేంద్ర రెడ్డి వెల్లడి

**పెద్దకడబూరు ఏప్రిల్ 26 (నవభూమి) :**మంత్రాలయం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి చొరువతో అదనంగా రాయితీ వ్యవసాయ పనిముట్లు అందజేయనున్నట్లు టీడీపీ ఇన్చార్జి రాఘవేంద్ర రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.మంత్రాలయం నియోజకవర్గంలో నాలుగు మండలాల ప్రజలకు పెద్దకడబూరు కౌతాళము కోసిగి మంత్రాలయం మండలాల ప్రజలకు ఇటీవలే సబ్సిడీ ఆధారంగా దరఖాస్తు చేసిన రైతులకు ఈనెల 22న ప్రభుత్వం వ్యవసాయ యంత్రాలను పంపిణీ చేసింది. కార్యక్రమం విజయవంతం కావడంతో ఇంకా ఎక్కువమంది రైతన్నలకు రాయితీపై వ్యవసాయ పనిముట్లు అందజేయాలని కలెక్టర్ వ్యవసాయ జేడీని కోరారు.

## టీడీపీ గ్రీవెన్స్ మీట్ శుక్రవారానికి మార్పు


### నియోజకవర్గం ఇంచార్జ్ ఎన్ రాఘవేంద్ర రెడ్డి వెల్లడి



**పెద్దకడబూరు ఏప్రిల్ 26 (నవభూమి):**మంత్రాలయంలో టీడీపీ పార్టీ గ్రీవెన్స్ మీట్ నిర్వహణకు కీలక మార్పులు చోటు చేసుకున్నాయి. కావున నియోజకవర్గంలో ఉన్నటువంటి నాలుగు మండలాలు పెద్దకడబూరు కౌతాళం కోచిగి మంత్రాలయం ఈ నాలుగు మండలాల ప్రజలు ఈ గ్రీవెన్స్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని శనివారం ఒక ప్రకటనలో తెలిపారు అలాగే ప్రతి బుధవారం నిర్వహించే గ్రీవెన్స్ మీట్లు,ఎమ్మెల్యేలు,ఇంచార్జ్ అభ్యర్థన మేరకు ఇకపై ప్రతి శుక్రవారం నిర్వహిస్తున్నట్లు టీడీపీ ఇన్చార్జి రాఘవేంద్ర రెడ్డి తెలిపారు.ప్రతి శుక్రవారం మంత్రాలయంలో ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు.ప్రతి సమస్యపై సమగ్రంగా స్పందిస్తూ పరిష్కార మార్గాలు చూపిస్తున్నామన్నారు.

## సమ్మర్ ఓరియంటేషన్ కార్యక్రమం

### ఈనెల 28 నుంచి జూన్ 6 వరకు ఉదయం 8-11 గంటల వరకు ఉంటుందని లైబ్రేరియన్ ఆశాజ్యోతి వెల్లడి



**పెద్దకడబూరు ఏప్రిల్ 26 (నవభూమి) :**పెద్దకడబూరు మండల కేంద్రంలో స్థానిక గ్రంథాలయంలో ఓరియంటేషన్ కార్యక్రమం ఈనెల 28 నుంచి జూన్ 6 వరకు ఉదయం 8-11 గంటల వరకు ఉంటుందని లైబ్రేరియన్ ఆశా జ్యోతి శనివారం తెలిపారు.ఓరియంటేషన్ కార్యక్రమంలో పుస్తకాలను చదవడం,కథలు చెప్పడం,ఆటల పోటీలు, డాన్స్ ప్రదర్శన వంటివి జరుగుతాయని ఆమె పేర్కొన్నారు.మండల ప్రజలు మండలంలో ఉన్నటువంటి ఆయా గ్రామాల ప్రజలు విద్యార్థి విద్యార్థులు అలాగే మండల పరిధిలో ఉన్నటువంటి ఆయా గ్రామాల విద్యార్థిని విద్యార్థులు అలాగే ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## పెద్దకడబూరు గ్రామంలో ఎక్కడ చూసిన పందులే

### పట్టించుకోని పంచాయతీ అధికారులు
### డ్రైనేజీలలో దుర్వాసన వెదజలుతున్న పట్టించుకోరా



**పెద్దకడబూరు ఏప్రిల్ 26 (నవ భూమి) :**పెద్దకడబూరు మండల కేంద్రంలో ఎక్కడ చూసినా పందులే శనివారం మఠం పరిస రాల్లో డ్రైనేజీలు చెత్తాచె దారంతో నిండిపోయి కంపువాసన కొడు తున్నా పంచాయతీ అధికారులు పట్టించుకోవడం లేదని చుట్టు పక్కల కుటుంబాల వారు ఆరోపిస్తున్నారు.అంతేకాకుండా నిండుకొని పోయిన డ్రైనేజీలలో పందులు స్వైర విహారం చేస్తున్నాయన్నారు.తక్షణమే సంబంధిత అధికారులు స్పందించి పారిశుద్ధ్యం నెలకొల్పాలని కోరారు.ఈ విషయంలో ప్రభుత్వ అధికారులు ఏ విధంగా స్పందిస్తారో వేచి చూడాలి.

## ఐఎఫ్‌సి ఫౌండేషన్ ఆధ్వర్యంలో బట్టల పంపిణీ

**కందుకూరు, ఏప్రిల్ 26 (నవభూమి) :**పేదవారి సహాయార్థం నిర్వహిస్తున్న ఎన్నో కార్యక్రమాల్లో కందుకూరు పట్టణంలో ఈ రోజు ప్రతి ఇంటిలో బట్టలు పాతవి కొత్తవి వారికి సరిపోనివి, ఉపయోగపడనివి సేకరించి ఐ.ఎఫ్.సి ఫౌండేషన్ వారికి అందించడం జరిగింది.సంస్థ నిర్వాహకులు అందరూ కలిసి ఆ బట్టలని ఊరిబయట నివాసం ఉండే వృద్ధులకు, పిల్లలకు బట్టల అవసరం ఉందో తెలుసుకొని వారికి అందించడం జరిగింది.ఈ కార్యక్రమానికి మేము సైతం అంటూ సహకారం అందించిన ప్రతి ఒక్కరికి సంస్థ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ సాజిద్, సెక్రటరీ షంషేర్, ట్రెజరర్ హఫీజ్, ఇంచార్జ్ అయూబ్ ఖాన్, పఠాన్, ష%శీ%షుద్దీన్ పాల్గొన్నారు.






భీమవరం–నవభూమి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల చేరికపై దృష్టి సారించాలని, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా బోధనపై ఇంటింటి ప్రచారంతో

# ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలను చేర్చండి

తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని కలెక్టర్ చదలవాడ నాగ రాణి అధికారులను ఆదేశించారు. విద్యా శాఖ అధికారులతో శుక్రవారం కలెక్టర్ సమీక్షించారు. సుశిక్షితులైన ఉపాధ్యాయులు, అన్ని మౌలిక వసతులతో ప్రభుత్వ పాఠశాలలు నడుస్తున్నాయన్నారు. గ్రామ, మండల స్థాయిలో ప్రణాళికలను సిద్ధం చేసుకుని మండల ప్రత్యేకాధి కారి, ఎంఈవో, హెచ్‌ఎం, ఉపాధ్యాయులు ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ పాఠశాలలపై అవగాహన కల్పించాలని సూచించారు. డీఈవో ఇ.నారాయణ, సమగ్ర శిక్ష ఏపీసీ పి.శ్యాంసుందర్ పాల్గొన్నారు.దివ్యాంగుల సంక్షేమానికి కృషి చేయాలని కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు. దివ్యాంగుల హక్కుల చట్టం%-%2016 అనుబంధం మార్గదర్శకాలు%-% 2023 అమలుపై జిల్లాస్థాయి కమిటీ సమావేశాన్ని కలెక్టర్ నాగరాణి నిర్వహించారు.నిర్ధేశిత లక్ష్యాల సాధనకు కృషి చెయ్యాలినిర్దేశిత లక్షాల సాధనకు అధికారులు మరింత కృషి చేయాలని కలెక్టర్ నాగరాణి ఆదేశించారు. జిల్లా, డివిజన్, మండల స్థాయి అధికారులు, మునిసిప ల్ కమిషనర్లతో వర్క్ ఫ్రంహోం, ఈకేవైసీ, ఆధార్ నమోదు, మన మిత్ర అంశాలపై గూగుల్ మీట్ ద్వారా సమీక్షించారు. డీఆర్వో ఎం.వెంకటేశ్వర్లు, జిల్లా, గ్రామ, వార్డు సచివాలయ అధికారి వై.దోసిరెడ్డి, డీపీవో బి.అరుణశ్రీ పాల్గొన్నారు.

## సోమవరప్పాడు సెయింట్ జాన్స్ విద్యాసంస్థల్లో పోపు ఫ్రాన్సిస్ సంస్మరణ సభ




దెందులూరు ఏప్రిల్ 26 నవభూమి :ఆంధ్రప్రదేశ్లో విద్యా వైద్యం ఆధ్యాత్మికత అభివృద్ధికి పోప్ ఫ్రాన్సిస్ ప్రజలు మరువలేరని ఏలూరు ఆర్సియం పీఠం వికార జనరల్ డాక్టర్ పి బాల అన్నారు . శుక్రవారం దెందులూరు మండలం సోమవారపు పాడు గ్రామంలోని సెయింట్ జోసెఫ్ డెంటల్ కాలేజ్ కరస్పాండెంట్ ఫాదర్ జి మోజెస్ ఛాన్సర్ ఫాదర్ బాబు జార్జ్ సోషల్ సర్వీస్ సెంటర్ డైరెక్టర్ ఫాదర్ ఇమ్మానుయేల్ ల ఆధ్వర్యంలో పోపు ఫ్రాన్సిస్ కు నివాళులర్పించారు.

## అరుణాచలేశ్వరుని అనుష్టానం కార్యక్రమంలో ఎంపి అంబికా లక్ష్మీనారాయణ





అనంతపురం ఏప్రిల్ 26 నవభూమి :అనంతపురం నగరంలోనిజి ఆర్ ఫంక్షన్ హాల్ నందు సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో తమిళనాడులోని అరుణాచలం నుండి ఉత్సవమూర్తులను పురోహితులను పిలిపించి ఈ కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. నగరంలోని అనేకమంది భక్తులు స్వామివారి దర్శనం చేసుకుని మహా రుద్రాభిషేకం, స్వామివారి కల్యాణోత్సవం, జ్యోతి పూజ కార్యక్రమంలో పాల్గొని అరుణాచలేశ్వరుని స్వామివారికి ఎంపీ చేతుల మీదుగా పట్టు వస్త్రాలను సమర్పించి, స్వామివారిని దర్శనం చేసుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ స్వామివారిని దర్శనం చేసుకొని పూజా కార్యక్రమంలో పాల్గొని అవకాశం కల్పించినటువంటి అరుణాచలేశ్వరుని దేవస్థానం పూజారులని , సాయి ట్రస్టు సభ్యులను ఎంపీ అభినందించారు. ఇలాంటి భక్తి/ దైవ కార్యక్రమములో పాల్గొనడంసంతోషకరమైనదని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అనేక మంది శివ భక్తులు, సాయి ట్రస్ట్ నిర్వాహకులు చాలా చక్కగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా డిఆర్ఓ గారు, స్థానిక నాయకులు రాయల మురళి, జిల్లా ఆసుపత్రి కమిటీ సభ్యులు శ్రీ నరసింహులు గారు అనేకమంది భక్తులు పాల్గొన్నారు.

## పరామర్శించిన ఆలూరు సాంబశివారెడ్డి



అనంతపురం ఏప్రిల్ 26 నవభూమి :టిడిపి దాడిలో గాయపడిన వైఎస్ఆర్సిపి నాయకుడు అంజన్ రెడ్డిని వైఎస్ఆర్సిపి ఎన్.ఆర్.ఐ వింగ్ కో- ఆర్డినేటర్ ఆలూరు సాంబశివారెడ్డి పరామర్శించారు.శింగనమల మండలం రఘునాథపురం గ్రామానికి చెందిన వైస్సార్సీపీ నాయకుడు అంజన్ రెడ్డి పై లోలూరు గ్రామానికి చెందిన టిడిపి నాయకులు గత కొద్దిరోజుల క్రితం దాడి చేసిన సంగతి తెలిసిందే.గ్రామానికి వెళ్లి టిడిపి దాడిలో గాయపడిన అంజన్ రెడ్డిని పరామర్శించారు. ఆరోగ్య విషయంపై అడిగి తెలుసుకున్నారు. దాడికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు.వైయస్ఆర్సీపీ నాయకులు కార్యకర్తలు అధైర్య పడకుండా ధైర్యంగా ఉండాలని వారికి పార్టీ అన్ని విధాలుగా అండగా ఉంటుందని భరోసా కల్పించారు.అనంతరం శింగనమల మండలం చిన్నజలాలపురం గ్రామనికి చెందిన వైస్సార్సీపీ నాయకుడు సి. ఆదిరెడ్డి కుమారుడు సి. హరనాథ్ రెడ్డి(28) ఉద్యోగం రాలేదని మనస్థాపంతో గత కొద్దిరోజుల క్రితం తోటలో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న విషయం తెలిసిందే.విషయం తెలుసుకొని ఆలూరు సాంబ శివారెడ్డి గ్రామానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వైస్సార్సీపీ మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభువైన ఏసుక్రీస్తు గురించి తెలుసుకోవాలి.. పాస్టర్ ఆశీర్వాదం

మేదరమెట్ల, ఏప్రిల్ 26 (నవభూమి) :మేదరమెట్ల రెహబోతు ప్రార్థన సంఘం ఆధ్వర్యంలో ఏప్రిల్ 28వ తేదీ నుండి 2 వ తేదీ వరకు విరామ బైబిల్ పాఠశాల కార్యక్రమాలు జరుగుతాయని దైవ సేవకులు పాస్టర్ ఆశీర్వాదం తెలిపారు.

అద్దంకిలోని రాంనగర్ లో గల మోరియా ప్రార్ధన మందిరం నందు ఈ కార్యక్రమం జరుగుతుందని ఆయన చెప్పారు. ఐదు సంవత్సరాల నుండి 18 సంవత్సరాల వయస్సు గల బాలబాలికలు ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రభువైన ఏసుక్రీస్తు గురించి తెలుసుకోవాలని ఆయన కోరారు.

# పుట్టినబిడ్డకు తల్లి పాలే ఆరోగ్యకరం

◆ పోషకవిలువలతో కూడిన ఆహారాన్ని గర్భిణీలు తప్పనిసరిగా తీసుకోవాలి◆ ఆరోగ్యమే మనిషికి నిజమైన సంపద

ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి





అనంతపురం ఏప్రిల్ 26 నవభూమి :పుట్టిన బిడ్డకు తల్లిపాలే ఎంతో ఆరోగ్యకరమని నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు.పుట్టపర్తి మున్సిపాలిటీలో నీ జానకీ రామయ్యా కళ్యాణ మండపంలో శనివారం ఐసిడిఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన పోషన్ పక్వాడ పోషకాహార పక్షోత్సవాల వేడుకల్లో భాగంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. మహిళ గర్భం దాల్చినప్పటి నుంచి బిడ్డ పుట్టి రెండు సంవత్సరాల వరకు సుమారు 1000 రోజుల సంరక్షణ చేపట్టడానికి ఈ పోషణ్ పక్వాడ కార్యక్రమాన్ని కేంద్ర ప్రభుత్వం 2019 నుంచి అమలు చేస్తోందని తెలిపారు . మహిళ శిశు సంక్షేమం కోసం దేశవ్యాప్తంగా 28 రాష్ట్రాల్లో టుమారో 23 లక్షల మందికిపైగా అంగన్ వాడి కార్యకర్తలు పనిచేస్తున్నారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో మహిళా శిశు సంక్షేమం కోసం కోట్లాది రూపాయలు నిధులు ఖర్చు చేస్తోందని తెలిపారు. గ్రామాల్లో ప్రతి గర్భిణీ మహిళ మొదటి రోజు నుంచే ఐరన్ టాబ్లెట్స్ టీకాలు, పోషక ఆహారం తప్పనిసరిగా తీసుకొని తల్లి ,బిడ్డ ఆరోగ్యంగా ఉండాలనే ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తోందని తెలిపారు. మంచి ఆరోగ్యమే మనిషికి నిజమైన సంపద అన్నారు పుట్టిన బిడ్డ ఆరోగ్యంగా ఉండాలంటే గర్భిణీ మహిళ మంచి పోషకాహారాన్ని తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. హెల్త్ ఈజ్ వెల్త్ అంటే ఆరోగ్యమే నిజమైన సంపదని ఎమ్మెల్యే పేర్కొన్నారు. పూర్వకాలంలో చిరుధాన్యాలతో మంచి ఆహారాన్ని తీసుకోవడం వల్ల మన పెద్దలు ఎంతో ఆరోగ్యకరంగా జీవితాన్ని సాగించారని పేర్కొన్నారు. నేటి కాలంలో సరైన పోషకాహారాన్ని తీసుకోకపోవడం వల్లే అనేక జబ్బులకు గురవుతున్నారని గుర్తు చేశారు. మహిళలు గర్భిణీ సమయంలో అత్యంత జాగ్రత్తలు తీసుకొని బిడ్డ సంరక్షణ చర్యలు తీసుకోవాలని మహిళలకు సూచించారు. గర్భిణీ సమయంలో తగిన ఆరోగ్య సంరక్షణ కోసం వైద్యులను సంప్రదించి కాల్షియం ఐరన్ మాత్రలు టీకాలు పొందాలని సూచించారు. మహిళా శిశు సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పెద్దపీట వేశారని పూర్తి చేశారు. మహిళా శిశు సంక్షేమమే ప్రభుత్వ ఉద్దేశమని పేర్కొన్నారు. ఐసిడిఎస్ ఆధ్వర్యంలో 15 మంది గర్భిణీ మహిళలకు ఎమ్మెల్యే చేతుల మీదుగా శ్రీమంతం కార్యక్రమాన్ని నిర్వహించారు. అంతకుముందు పోషక విలువలు అమలు చేయడంలో అత్యంత ప్రతిభ కనబరిచిన అంగన్వాడి సెంటర్లకు ఎమ్మెల్యే చేతుల మీదుగా ప్రథమ ద్వితీయ ద్వితీయ స్థానాలు వచ్చిన మండలాలకు మెమొంటో బహుకరించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ పిడి శ్రీదేవి సిడిపిఓ గాయత్రి, సీఐ సునీత ఐసిడిఎస్ సూపర్వైజర్లు కౌశల్య సాయి భారతి పుష్పలత పిడి పద్మావతి అధ్యక్షురాలు పద్మావతి పుట్టపర్తి పట్టణ కన్వీనర్ రామాంజనేయులు కూటమి పార్టీల నాయకులు టీడీపీ నాయకులు రామారావు , సామకోటి ఆదినారాయణ , పిసి గంగన్న, బెస్త చలపతి, మహమ్మద్ రఫీ, అంబులెన్స్ రమేష్ ఒలిపి శ్రీనివాసులు, శ్రీరామ్ రెడ్డి పుల్లప్ప, కూటమి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# తాగునీటీ సరఫరాలో మీకు నిర్లక్ష్యమేలా ?

◆ పుట్టపర్తి మున్సిపల్ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి




అనంతపురం ఏప్రిల్ 26 నవభూమి :ప్రజలకు త్రాగునీటి సరఫరా చేయడంలో ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారో తనకు అర్థం కావడం లేదని ఎమ్మెల్యే పల్లె సింధురా రెడ్డి మున్సిపల్ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పుట్టపర్తికి విచ్చేసిన ఎమ్మెల్యే మున్సిపల్ కార్యాలయాన్ని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. వేసవిలో పుట్టపర్తి మున్సిపల్ పరిధిలో నీటి సమస్య రాకుండా చూడాల్సిన బాధ్యత మున్సిపల్ అధికారులపై ఉందని అన్నారు. మున్సిపల్ పరిధిలో 20 వార్డులు ఉంటే కనీసం ప్రజలకు అవసరమయ్యే తాగు కూడా అందించలేకపోవడం పుట్టపర్తి మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యం కారణంగానే ప్రభుత్వానికి బాగా చెడ్డపేరు వస్తోందని మున్సిపల్ కమిషనర్ ప్రహ్లాద పై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. పెద్ద కమ్మవారిపల్లి నాగుల కట్ట శిల్పారామం కాలనీ తదితర ప్రాంతాలలో త్రాగునీటి సమస్య ఉన్నట్లు ప్రజల నుంచి తనకు ఫిర్యాదులు అందాయని కనీసం మున్సిపల్ అధికారులు ఈ విషయంపై దృష్టి పెట్టకపోవడం శోచనీయమన్నారు. మీ నిర్లక్ష్యం పై మున్సిపల్ శాఖ మంత్రి ,ఆ శాఖ ఉన్నతాధికారుల దృష్టికి జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి చర్యలు తీసుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ప్రజల సొమ్ముతో వేతనాలు తీసుకుంటున్నామని కనీసం ఎంతో బాధ్యతతో ప్రజల కోసం పనిచేయాల్సి ఉందని తెలిపారు. పుట్టపర్తిలో ఎక్కడా త్రాగునీటి సమస్య రాకుండా చూసుకోవాలని సూచించారు. త్రాగునీటి కోసం కొన్ని మోటర్లు ఆదనంగా ఏర్పాటు చేసుకోవాలని ఈ విషయంలో ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని పేర్కొన్నారు శిల్పారామం కాలనీలో కొత్త బోరు వేసి 3 మాసాలు కావస్తున్నా బోరు మోటారు, పైపులు విద్యుత్ సరఫరా ఇవ్వకపోవడంతో నిరుపయోగంగా ఉందని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ఈ విషయంపై విద్యుత్ అధికారులతో ఎమ్మెల్యే ఫోన్ ద్వారా సమస్యను వారి దృష్టికి తీసుకువచ్చారు. త్వరగా విద్యుత్ కనెక్షన్ ఇస్తే మున్సిపల్ అధికారులు కొత్త మోటర్ ఏర్పాటుచేసి ప్రజలకు నీటిని సరఫరా చేస్తారని తెలిపారు. ఏ సమస్య వచ్చినా తన దృష్టికి వాట్సాప్ గ్రూప్ ద్వారా సమాచారం అందిస్తే తక్షణం వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. పుట్టపర్తి ప్రధాన నగర వీధులతోపాటు కాలనీలో విద్యుత్ లైట్లు ఏర్పాటు చేయాలని మున్సిపల్ అధికారులకు సూచించారు. అలాగే పారిశుద్ధ్యం విషయంలో నిర్లక్ష్యంగా ఉండకుండా పుట్టపర్తిని పరిశుభ్ర నగరంగా తీర్చిదిద్దాలని మున్సిపల్ కమిషనర్ ప్రహ్లాదకు సూచించారు. మున్సిపల్ కమిషనర్ నిర్లక్ష్య ధోరణితోనే పుట్టపర్తి మున్సిపాలిటీ పై నిత్యం ఏదో రూపకంగా ఫిర్యాదులు వస్తున్నాయని స్థానిక కూటమి పార్టీల నాయకులు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి దృష్టికి తీసుకువచ్చారు. ఇలాగైతే చర్యలు తప్పవని ఎమ్మెల్యే మున్సిపల్ అధికారులకు తీవ్రంగా మందలించారు. ఎమ్మెల్యే తో పాటు మాజీ మున్సిపల్ చైర్మన్ లు గంగన్న ,బెస్త చలపతి, పట్టణ కన్వీనర్ రామాంజనేయులు ,రామారావు , సోమ కోటి ఆదినారాయణ ,అంబులెన్స్ రమేష్, కృష్ణ ప్రసాద్, శుభా చంద్ర, స్థానిక ప్రజాప్రతినిధులు అధికారులు కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.


# 5వేల లీటర్ల బెల్లపు ఊట ధ్వంసం, కేసు నమోదు

◆ సరైన ధ్రువపత్రాలు లేని 72 వాహనాలు సీజ్◆ జిల్లా ఎస్పీ












బాపట్ల – నవభూమి : చట్ట వ్యతిరేక కార్యకలాపాలను కట్టడి చెయ్యడమే లక్ష్యంగా జిల్లాలో కార్డెన్ అండ్ సెర్చ్ లు నిర్వహిస్తున్నామని జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఐపీఎస్ తెలిపారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు శనివారం వేకువ జాము నుండి ఉదయం 8 గంటల వరకు చీరాల, రేపల్లె సబ్ డివిజన్ లలో కార్డెన్ అండ్ సెర్చ్ లు జరిగాయి. చీరాల 2 టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రాంనగర్, న్యూ కాలనీ లలో, భట్టిప్రోలు పోలీస్ స్టేషన్ పరిధిలోని వెల్లటూరు గ్రామ ఎస్.సి కాలనీలో పోలీసులు కార్డెన్ అండ్ సెర్చ్ లు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ చీరాల డిఎస్పి మోయిన్ ఆధ్వర్యంలో చీరాల 2 టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రాంనగర్, న్యూ కాలనీ లలో శనివారం ఉదయం కార్డెన్ అండ్ సెర్చ్ నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్డెన్ అండ్ సెర్చ్ లో చీరాల 1 టౌన్, 2 టౌన్, రూరల్, ఇంకొల్లు, అద్దంకి సర్కిల్ సిఐలు, చీరాల 1 టౌన్, 2 టౌన్, ఈపూరుపాలెం, వేటపాలెం, ఇంకొల్లు, మేదరమెట్ల ఎస్సైలు సబ్ డివిజన్ పరిధిలోని 150 మంది పోలీస్ సిబ్బంది పాల్గొన్నారన్నారు. సరైన ధ్రువపత్రాలు లేని 33 అనుమానిత ద్విచక్ర వాహనాలు, 6 ఆటోలను స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. నాటుసారా తయారీకి భూమి లోపల గుంతలు తీసి డ్రమ్ములలో నిల్వ ఉంచిన 5,000 లీటర్ల బెల్లపు ఊటను వెలికి తీసి ధ్వంసం చేయడం జరిగిందన్నారు.పల్లె డిఎస్పీ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో భట్టిప్రోలు పోలీస్ స్టేషన్ పరిధిలోని వెల్లటూరు గ్రామ ఎస్.సి కాలనీలో నిర్వహించిన కార్డెన్ %డ% సెర్చ్ ఆపరేషన్ లో వేమూరు, చుండూరు, రేపల్లె టౌన్, రూరల్ సిఐలు, భట్టిప్రోలు, చుండూరు, నిజాంపట్నం, చోడాయపాలెం ఎస్ఐ లు సబ్ డివిజన్ పరిధిలోని 72 మంది పోలీస్ సిబ్బంది పాల్గొన్నారన్నారు. సరైన ధ్రువపత్రాలు లేని అనుమానిత 32 ద్విచక్ర వాహనాలు, ఒక ఆటోను స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు.పై రెండు ప్రదేశాలలో జరిగిన కార్డెన్ అండ్ సెర్చ్ లో ఇద్దరు డిఎస్పీ లు, 9 మంది సిఐలు, 11 మంది ఎస్ఐ లు, 222 మంది పోలీస్ సిబ్బంది పాల్గొన్నారన్నారు. సరైన ధ్రువపత్రాలు లేని అనుమానిత 72 వాహనాలు స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. ఇందులో 65 ద్విచక్ర వాహనాలు, 7 ఆటోలు ఉన్నాయన్నారు. నాటుసారా తయారీకి డ్రమ్ములలో భూమి లోపల నిల్వ ఉంచిన 5,000 లీటర్ల బెల్లపు ఊటను వెలికి తీసి ధ్వంసం చేయడం జరిగిందన్నారు.ప్రధానంగా జిల్లాలో చట్టవ్యతిరేక అసాంఘిక కార్యకలాపాలను కట్టడి చేసే ఉద్దేశంతో, నేరస్తు, అసాంఘిక చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిని గుర్తించేందుకు, నేరాలలో ఉపయోగించిన వాహనాలను, దొంగిలించబడిన వాహనాలను గుర్తించేందుకు కార్డెన్ అండ్ సెర్చ్ లు నిర్వహించడం జరిగిందన్నారు. చెడునడత కలిగిన వ్యక్తుల కదలికల పై నిఘా ఉంచామన్నారు. ఎవరైనా చట్ట వ్యతిరేక అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడిన, నాటు సారా తయారీ చేసినా, కలిగి ఉన్న గంజాయి ఇతర మత్తు పదార్థాల క్రయవిక్రయాలకు పాల్పడినా చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వాహన దారులు ప్రతి ఒక్కరు వాహనానికి సంబంధించిన సరైన ధ్రువపత్రాలను కలిగి ఉండాలన్నారు. సరైన ధ్రువపత్రాలు లేని వాహనాన్ని అనుమానిత వాహనాలుగా పరిగణించి వాటిని సీజ్ చేసి సమగ్ర దర్యాప్తు నిర్వహించడం జరుగుతుందన్నారు. జిల్లాలో ఎక్కడైనా నాటు సారా తయారి విక్రయాలు, చట్ట వ్యతిరేక కార్యకలాపాలు జరుగుతున్నట్లు సమాచారం తెలిసిన యడల వెంటనే సంబంధిత స్టేషన్ ఎస్.హెచ్.ఓ (లేదా) డయల్ 112/100 నెంబర్లకు కాల్ చేసి సమాచారం అందించాలన్నారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని ఎస్పీ తెలిపారు.

## 29న ఊటుకూరులో ఉద్యాన సమ్మేళనం

### పోరుమామిళ్ళ ఉద్యాన అధికారి శ్రీనివాసులు రెడ్డి



కాశినాయన ఏప్రిల్ 26 ( నవభూమి ) :ఉద్యాన పంటలపై రైతుల్లో అవగాహన కల్పించేందుకు ఉద్యాన శాఖ వైస్సార్ కడప జిల్లా వారి అద్వర్యం లో ఈ నెల 29, మంగళవారం కడప టౌన్, రాయచోటి రోడ్డులోని మాధవి కన్వెన్షన్ సెంటర్లో ఉద్యాన సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు పోరుమామిళ్ల ఉద్యాన అధికారి శ్రీనివాసులు రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 వరకు కార్యక్రమం జరుగుతుందని పేర్కొన్నారు. ఉద్యాన శాస్త్రవేత్త లచే పంటల సాగుపై ప్రసంగాలు ఉద్యాన రంగంలో వున్నా వివిధ నిస్సాతులచే సమాలోచలను ఆధునిక సాంకేతికపై ప్రదర్శన మరియు రైతులు, వ్యాపారస్తులు, ఎగుమతిదారులచే మార్కెటింగ్ పైన అనుసంధానం వంటి కార్యక్రమాలు ఉంటాయి అన్నారు. ఉద్యాన రంగంలో నూతన సాంకేతికత, రైతులు ఎదుర్కొంటున్న సవాళ్లు, వాతావరణ మార్పులు, మార్కెటింగ్ అవకాశాలపై ప్రధానంగా చర్చిస్తారని చెప్పారు. రైతులను శక్తీవంతం చెయ్యడం, సుశాంపన్నులను చెయ్యడం అనే ఉద్యేశ్యం తో ఏర్పాటు చేసిన ఈ సదస్సుకి రైతులు హాజరై ఈ సదావకాశం ను వినియోగించుకోవాలని కోరారు.

## ఈవీఎం గోడౌన్ల వద్ద పటిష్టమైన భద్రత ఉండాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్



అనంతపురం, ఏప్రిల్ 26 : నవభూమి:ఈవీఎం గోడౌన్ల వద్ద పటిష్టమైన భద్రత ఉండాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ ఆదేశించారు. శనివారం అనంతపురం నగరంలోని పాత ఆర్డీఓ కార్యాలయం కాంపౌండ్ పక్కనున్న ఈవీఎం గోడౌన్లను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు నెలవారీ తనిఖీల్లో భాగంగా ఈవీఎంలను భద్రపరిచిన గోడౌన్లను జిల్లా కలెక్టర్ తనిఖీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఈవీఎం గోడౌన్ వద్ద భద్రతా చర్యలను, లాక్ బుక్ లను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈవీఎం గోడౌన్ల వద్ద ఎలాంటి లోటుపాట్లు లేకుండా భద్రతా చర్యలను చేపట్టాలని ఏఎస్ఐని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ ఏ.మలోల, ఆర్డీఓ కేశవనాయుడు, కలెక్టరేట్ కోఆర్డినేషన్ సెక్షన్ సూపరింటెండెంట్ యుగేశ్వరి దేవి, ఎన్నికల విభాగం డిప్యూటీ తహసిల్దార్ కనకరాజ్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరికీ సముచిత స్థానం కల్పిస్తాం

### పార్టీ బలోపేతానికి కృషి చేయండి

### వైయస్సార్ సీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి.



అనంతపురం, ఏప్రిల్ 26 నవభూమి :వైయస్సార్ సీపీ లో కష్టపడుతున్న ప్రతి ఒక్కరికి సముచిత స్థానం కల్పిస్తామని, పార్టీ బలోపేతానికి కృషి చేయాలని వైయస్సార్ సీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అనంతపురం నగర ఉపాధ్యక్షులుగా నియమితులైన రమణారెడ్డి వైయస్సార్ సీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి ను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా వైయస్సార్ సీపీ కార్యకర్తల పై కక్ష్యపూరితంగా వ్యవహరిస్తున్నారని, కూటమి నేతలు సాగిస్తున్న అరాచక పాలనను గురించి ప్రజల్లోకి తీసుకెళ్తూ, పార్టీ బలోపేతానికి కృషి చేయాలని చెప్పారు. పార్టీలో కష్టపడిన ప్రతి ఒక్కరికి గుర్తుంపు తప్పకుండా ఉంటుందన్నారు.కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

## అనంత ఆణిముత్యాలు ఎడ్యుకేషనల్ అండ్ డెవలప్మెంట్ సొసైటీకి రెవిన్యూ, విద్యుత్ శాఖ ఉద్యోగుల సహాయం

### జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్



అనంతపురం, ఏప్రిల్ 26 నవభూమి :అనంత ఆణిముత్యాలు” ఎడ్యుకేషనల్ అండ్ డెవలప్మెంట్ సొసైటీ కింద ఆర్థికంగా వెనుకబడిన పేద విద్యార్థులకు ఏపీ ఎస్పీడీసీఎల్ రెవెన్యూ శాఖ లోని ఉద్యోగులు రూ. 75000 ఆర్థిక సాయం అందించడం జరిగిందనిజిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ పేర్కొన్నారు.శనివారం సాయంత్రం అనంతపురం కలెక్టరేట్లోని జిల్లా కలెక్టర్ ఛాంబర్ నందు “అనంత ఆణిముత్యాలు” ఎడ్యుకేషనల్ అండ్ డెవలప్మెంట్ సొసైటీకి జిల్లాలో ఆర్థికంగా వెనుకబడిన పేద విద్యార్థులకు సహాయం కోసంటి నారాయణస్వామి, జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని భూ సంరక్షణ విభాగపు తాసిల్దార్ రూ.50000/- ,వి ఎం రవిశంకర్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, విద్యుత్ శాఖ, అనంతపురం వారు రూ. 25000/- వేల రూపాయల చెక్కులను జిల్లా కలెక్టర్ కు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ సెటిల్మెంట్ ఆఫీసర్ రామకృష్ణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జంగారెడ్డిగూడెంలో భారీగా సీసీ కెమెరాల ఏర్పాటు

**జంగారెడ్డిగూడెం-నవభూమి :** గత కొద్ది నెలల క్రితం పట్టణం లోని ఓ కళాశాల సమీపంలో సచి వాలయ ఉద్యోగిని రాత్రి సమయంలో తన ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా ఓ గుర్తుతెలియని వ్యక్తి ద్విచక్ర వాహనంపై వచ్చి ఆ మహిళ మెడలో బంగారు గొలుసు లాక్కుని పారిపోయాడు. ఈ ఘటన జరిగిన కొద్దిరోజుల్లోనే పేరంపేట రోడ్డులో మరో మహిళ రాత్రిపూట వెళ్తుండగా ఆమె మెడలో గొలుసును ఓ వ్యక్తి తెంచుకుని పోయాడు. రామచంద్రాపురంలో ఓ ఆలయం పునఃప్రతిష్ఠ రోజున దర్శనానికి వచ్చిన ఐదుగురు మహిళల మెడల్లోని బంగారు సూత్రాలను తెంచుకు పోయారు. ఆయా ప్రాంతాల్లో సీసీ కెమెరాలు లేక పోవడంతో నిందితులను పట్టుకోవడంలో పోలీసు లకు సవాల్‌గా మారింది. పట్టణంలో నామమాత్రం గానే సీసీ కెమెరాలు ఉండడం, అందులో చాలా వరకు మరమ్మతులకు గురికావడంతో పోలీసులు దీనిపై దృష్టి సారించారు. పట్టణంలోని అన్ని ప్రధాన రహదారుల్లో దాతల సహకారంతో సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. స్థానిక నవభారత్ పామాయిల్ ఫ్యాక్టరీ యాజమాన్యం దాదాపు రూ.37 లక్షల వ్యయంతో 44 అత్యాధునిక నైట్ విజన్ హై క్వాలిటీ సీసీ కెమెరాలను పోలీసులకు అందజేశారు. వీటిని పట్టణంలో ఏర్పాటు చేస్తున్నారు. పోలీస్ స్టేషన్‌లో అన్ని ప్రాంతాలను పరిశీలించేలా కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశారు.


ఇకపై పట్టణంలో చైన్‌స్నాచింగ్, నేరాలకు అడ్డుకట్ట పడుతుందని పోలీసులు భావిస్తున్నారు.

## వై.యస్ షర్మిల సమక్షంలో కాంగ్రెస్ కండువా కప్పుకున్న మార్కాపురం, కనిగిరి నియోజకవర్గ టి.డి.పి నాయకులు









**తర్లుపాడు (ఏప్రిల్ 26) :**మార్కాపురం నియోజకవర్గ పరిధిలో మార్కాపూర పట్నం తర్లుపాడు మండలనికి చెందిన తెలుగుదేశం పార్టీ ముస్లిం మైనార్టీ నాయకులు షేక్ హుస్సేన్ సారధ్యంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మార్కాపురం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త షేక్ సైదా ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు వై.యస్. షర్మిల రెడ్డి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా షర్మిల రెడ్డి మాట్లాడు తూ కాంగ్రెస్ పార్టీ దేశవ్యాప్తంగా పూర్వం వైభవం తధ్యం మని, 2029 నాటికి రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ గెలుపు సాధ్యమే నని అందరూ కష్టపడి పనిచేయలని ఆమె కోరారు.కాంగ్రెస్ పార్టీలో జాయిన్ అయిన వారు వివరాలుమార్కాపురం నియోజకవర్గం తర్లుపాడు మండలం నుండి షేక్ హుస్సేన్, షేక్ మహబూబ్ వలీ, షేక్ ఖాసిం పీరా, షేక్ రహీం, షేక్ అబ్దుల్, షేక్ ఖాసీం, షేక్ షంషీర్, (మార్కాపురం) నెలపాటి పవన్ (పీసీ పల్లి) బాబురావు, తదితరులు షర్మిలమ్మ సమక్షంలో పార్టీలో చేరారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి(సంస్థాగత) పాలపర్తి విజేష్ రాజ్,జిల్లా కాంగ్రెస్ పార్టీ మాజీ అధికార ప్రతినిధి బొడ్డు సతీష్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పైన%శీ% మధు తదితరులు పాల్గొన్నారు.

## పర్యాటకులపై ఉగ్రదాడి ముమ్మాటికి పిరికిపంద చర్య

### ఏపీయూడబ్ల్యూజే బాపట్ల జిల్లా శాఖ





**అద్దంకి, ఏప్రిల్ 26 (నవభూమి)** ఈనెల22వ తేదీన జమ్మూ కాశ్మీర్లోని పెహల్గం ఉగ్రవాదులు చేసిన నర మేధానికి నిరసనగా ఏపీయూడబ్ల్యూజే బాపట్ల జిల్లా శాఖ తరఫున అద్దంకిలో శాంతి మరియు సంఘీభావ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ర్యాలీలో జిల్లా అధ్యక్షులు చెన్నుపాటి రాంబాబు, ఉపాధ్యక్షులు ధర్మవరపు దుర్గాప్రసాద్, యూనియన్ నాయకులు గడ్డమడుగు మురళి, చల్లా శ్రీనివాసరావు, నరిసేటి నాగేశ్వరరావు, సోమ శ్రీనివాసరావు, తుళ్లూరి సుభాష్ చంద్రబోస్, మంద వేణు, చిక్కాల కొండలరావు,ధూళిపాళ్ల శివ,మన్నే ఫణి కుమార్,అనిల్, సింగయ్య, విష్ణు, హరికృష్ణ, శామ్యూల్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## మణికేశ్వరం రైతుకు సబ్సిడీపై యంత్ర పరికరాల అందజేత



**మణికేశ్వరం, ఏప్రిల్ 26 (నవభూమి) :**మణికేశ్వరం గ్రామంలో రైతు పాకనాటి నారపరెడ్డి కు సబ్సిడీపై ట్రాక్టర్ గొర్రు సెట్టు అందజేత ఈ సందర్భంగా ఐటిడిపి నియోజకవర్గ అధ్యక్షుడు షేక్ కరిముల్లా మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రైతులకు పెద్ద ఎత్తున సబ్సిడీపై యంత్ర పరికరాలు అందిస్తూ సాంకేతిక వ్యవసాయానికి పెద్దపీట వేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ రాణి, తదితరులు ఉన్నారు.

## శిలాఫలకం ధ్వంసం చేసిన వారిని శిక్షించండి



**బాపట్ల-నవభూమి:** బాపట్ల మండలంలోని మూలపాలెం గ్రామంలో అభివృద్ధి పనులు కోసం నిర్మించిన శిలాఫలకాన్ని గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేశారని గ్రామ సర్పంచ్ బొలిమేర అనీల్ తెలిపారు. అనీల్ మాట్లాడుతూ కూటమి నేతలు రాజకీయ కక్షతో ఉద్దేశపూర్వకంగా మాజీ సీఎం జగన్, మాజీ డిప్యూటీ స్పీకర్ కోన రఘుపతి చిత్రపటాలు ఉన్న శిలాఫలకాన్ని ధ్వంసం చేశారని చెప్పారు.ఇలాంటి పనికిమాలిన చర్యలకు పాల్పడటం తగదని రాబోయే రోజుల్లో ఇటువంటి కార్యకలాపాలకు పాల్గొనే వారిపై తగిన రీతిలో స్పందిస్తామని హెచ్చరించారు. పోలీసులు వెంటనే స్పందించి శిలాఫలకాన్ని ధ్వంసం చేసిన వ్యక్తులను సంబంధిత వాహనాన్ని సీజ్ చేసి కఠినంగా శిక్షించాలని కోరారు.

# హైడ్రో పవర్ ప్లాంట్ నిర్మాణంతో ఆదివాసీ హక్కుల ఉల్లంఘన

**మాడుగుల ఏప్రిల్ 26 నవభూమి :**రాష్ట్రంలో న్యూ అండ్ రెన్యూవబుల్ ఎనర్జీ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ లిమిటెడ్ (ఎన్.ఆర్.ఇ.డి.సి.ఎ.పి) ద్వారా 7,400 మెగావాట్ల సామర్థ్యంతో పంప్ట్ స్టోరేజి పవర్ ప్రాజెక్టులకు 2019 నుండి 2025 మధ్య రాష్ట్ర ప్రభుత్వం అనుమతులు మంజూరు చేసింది. ఉత్తరాంధ్ర ఏజెన్సీ ప్రాంతాలలో రాజ్యాంగంలోని ఐదవ షెడ్యూల్ ప్రాంతాల్లోని ఆదివాసీలను, ఇతర పేదలను వారి ఆవాసాల నుంచి వెళ్ల గొట్టేందుకు తీవ్రమైన ప్రయత్నం చేయడం దారుణం.చింతలపూడి మారిక గ్రామాలను కాలి చేయించే పని లో అదాని మనుషులు ఉన్నారని , దీన్ని ప్రతిఘటించక తప్పదని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు డి.వెంకన్న పేర్కొన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ హైడ్రో పవర్ ప్రాజెక్టులు సామర్థ్యం-దాని కేటాయింపులు పార్వతీపురం మన్యం జిల్లాలో సాలూరు మండలంలో కురుకుట్టి పి.ఎస్.పి (1,200 మెగావాట్లు), పాచిపెంట మండలంలో కర్రివలస పి.ఎస్.పి (1,000 మెగావాట్లు) ఉన్నాయి. అల్లూరి సీతారామరాజు జిల్లాలోని అనంతగిరి మండలంలోని పెదకోట పి.ఎస్.పి 2024 ఆగస్టులో దాని సామర్థ్యాన్ని 1,500 మెగావాట్లు నుండి 1,800 మెగావాట్లకి పెంచింది. నవయుగ కంపెనీకి గుజ్జిలి పి.ఎస్.పి (1,500 మెగావాట్లు), చిట్టంపాడు పి.ఎస్.పి (800 మెగావాట్లు) కేటాయించారు. షిర్డీ సాయి ఎలక్ట్రికల్స్ కు చింతపల్లి, కొయ్యూరు మండలాల్లోని యర్రవరం పి.ఎస్.పి (1,200 మెగావాట్లు) వేపాడ మండలం మారిక దేవరాపల్లి మండలం చింతలపూడి పంచాయతీ శారదా నది పైన కేటాయించారు.1/70 చట్టాన్ని ఐదవ షెడ్యూల్ ప్రాంతంలో వర్తించే వివిధ రాజ్యాంగ నిబంధనలను బహిరంగంగా ధిక్కరిస్తూ ఈ ప్రాజెక్టులకు అనుమతించిన తీరు తీవ్ర ఆందోళనకు గురి చేస్తోందని తెలిపారు.వీటిలో ఆంధ్రప్రదేశ్ పంచాయతీల షెడ్యూల్డ్ ప్రాంతాలకు పొడిగింపు నియమాలు (పెసా), అటవీ హక్కుల చట్టం (ఎఫ్.ఆర్.ఏ) ఉన్నాయి. ముఖ్యంగా పెసాలోని సెక్షన్ 5 ప్రకారం ఏదైనా భూసేకరణకు ముందు ప్రభుత్వం వివరణాత్మక ప్రాజెక్ట్ సమాచారాన్ని మండల ప్రజా పరిషత్‌కి సమర్పించాలి.ఈ సమాచారంలో సమగ్ర ప్రాజెక్ట్ రూపురేఖలు, సామాజిక ప్రభావాలు, భూసేకరణ ప్రత్యేకతలు,కొత్త స్థిర నివాసాల గురించి సమాచారం, వారి తెగల పై సామాజిక ప్రభావం, ప్రభావిత వర్గాలకు ప్రతిపాదిత పరిహారం వంటివి ఉండాలి.అప్పుడు ఎంపిపి చట్ట బద్ధంగా ప్రభావిత గ్రామ పంచాయతీ, గ్రామ సభలతో సంప్రదించి వారి అంచనాలు, సిఫార్సులను సేకరించాలి. ఈ సంప్రదింపుల తర్వాత ఎం.పి.పి ఈ సిఫార్సులను ఏకీకృతం చేసి భూసేకరణ అధికారికి తుది సిఫార్సును సమర్పించాలి.వారు ఈ సిఫార్సులకు కట్టుబడి ఉండాలి. లేదా తేడా చేస్తే వివరణాత్మక రాతపూర్వక సమాధానం అందించాలి. ఎఫ్.ఆర్.ఏ లోని సెక్షన్ 6 వ్యక్తిగత కమ్యూనిటీ అటవీ హక్కులను నిర్ణయించే ప్రక్రియను ప్రారంభించడానికి, పర్యవేక్షించ డానికి గ్రామ సభను ప్రాథమిక అధికారంగా స్పష్టంగా పేర్కొంటుంది. అటవీ భూమిని లేదా అటవీ నివాసుల హక్కులను ప్రభావితం చేసే ఏదైనా ప్రాజెక్ట్ ప్రారంభం నుండే గ్రామసభ పాల్గొనాలని ఎఫ్.ఆర్.ఏ నిర్దేశిస్తుంది. అంతేకాకుండా, ఎఫ్.ఆర్.ఏ లోని సెక్షన్ 4(డి) కమ్యూనిటీ అటవీ వనరులను నియంత్రించ డానికి, వన్యప్రాణులు-జీవవైవిధ్య రక్షణకు సంబంధించి నిర్ణయాలు తీసుకోవడానికి గ్రామసభ అధికారాన్ని బలోపేతం చేస్తుంది. ఆదివాసీ తెగలు, కంపెనీలైన వాటాదారులు ఈ నిర్ణయాలకు కట్టుబడి ఉండాలని నిర్దేశిస్తుంది. ఈ సంప్రదింపుల ప్రక్రియను దాటవేశారు. ఈ పి.ఎస్.పి లకు సంబంధించి, ఎటువంటి సమాచారం అందించబడలేదు. ఎటువంటి చర్చ జరగలేదు. పారదర్శకత లేదు. ఈ ప్రాంతాల్లోని ఆదివాసీలకు ఉద్దేశపూర్వకంగా దీన్ని గోప్యంగా ఉంచారు. ఆదివాసీ తెగల నుండి సంప్రదింపులు, సమ్మతి లేకపోక పోయిన,షెడ్యూల్డ్ ప్రాంతాలలో భూమిని లీజుకు ఇవ్వడం ఆంధ్రప్రదేశ్ భూ బదిలీ నియంత్రణ (ఎల్.టి.ఆర్) చట్టం ద్వారా నిషేధం. షెడ్యూల్డ్ ప్రాంతాలలో ప్రైవేట్ సంస్థలు ప్రాజెక్టులను చేపట్ట లేవని సుప్రీంకోర్టు 1997 సమతా కేసులో పేర్కొంది. అంతే కాకుండా, ఇది చట్టబద్ధమైన అవసరం అయినప్పటికీ, గిరిజన సలహా మండలి (టి.ఎ.సి)లో ఈ ప్రాజెక్టులపై చర్చ, ముందస్తు సంప్రదింపులు జరపడానికి ప్రభుత్వం పట్టించుకోలేదు. ఇప్పటికీ టి.ఎ.సి ని నియమించలేదు. ఈ ఏడు ప్రాజెక్టులకు అవసరమైన భూసేకరణ వల్ల కలిగే భారీ స్థానభ్రంశం గురించి, ఆదివాసీ తెగ వర్గాల జీవనోపాధిని కోల్పోయే అవకాశం గురించి ఆందోళనలను మరింత తీవ్రతరం చేస్తుంది.అటవీ, వ్యవసాయ భూమి సేకరణ.యర్రవరం ప్రాజెక్టుకు అత్యధికంగా 735.63 ఎకరాలు, తరువాత గుజ్జిలి 673.13 ఎకరాలు, పెదకోట 499.44 ఎకరాలు, కురుకుట్టి 422.99 ఎకరాలు, కర్రివలస 377.99, చిట్టంపాడు 500 ఎకరాలు మారిక చింతలపూడి 650ఎకారాలు అవసరం. మొత్తం ఉద్దేశించిన భూ సేకరణకు ప్రభుత్వ ప్రణాళిక సిద్ధం చేసింది. కానీ వాస్తవానికి సుమారు పది వేల ఎకరాల అటవీ, వ్యవసాయ భూమికి నష్టం జరిగే అవకాశం ఉందని ఆదివాసీ తెగలు అందోళన చేస్తున్నాయి.భూసేకరణ సమస్యకు మించి, స్థానిక నీటి వనరులపై ప్రాజెక్టులు ఆధారపడటం వలన నీటి భద్రత గురించి, ఈ వనరులపై ఆధారపడిన ఆదివాసీ తెగలు, దిగువ కోణం రైవాడ లాంటి బారి ప్రాజెక్టు క్రిందన ఉన్న వేలాది ఎకారాలు ఆయకట్టు రైతులపై దాని సామాజిక ప్రభావం గురించి తీవ్రమైన ఆందోళనలు తలెత్తాయి.విటిని నిలుపుదల చేయకపోతే బావితరాలకు తీవ్రమైన ప్రమాదం ఏర్పడుతుందని తెలిపారు, చింతలపూడి మారిక మధ్య లో అదాని గ్రూపు సంస్థలు మారిక చింతలపూడి గ్రామాలను కాలిచెయించే ప్రయత్నం ముమ్మరం చేశాయి దీనిపై రైవాడ ఆయకట్టు రైతులు గిరిజన పోరాటం చేయడం అవసరం దీనికి అన్ని తరగతులు ప్రజలు సిద్ధం అయ్యి అదాని సంస్థను తరిమి కోట్టవలసిన అవసరం ఎంతైన ఉంది.ఇంకా ఆందోళన కరమైన విషయం ఏమిటంటే, ఈ ప్రాజెక్టులలో ఆదివాసీలు తమ జీవనోపాధి కోసం నిర్మించుకున్న గృహలు వ్యవసాయం భూములు విద్వషం అవుతాయి. జీవనోపాధి పూర్తిగా దెబ్బతింటుంది అందుకనే గిరిజనులు పోరాటాలకు సిద్ధం కావాలని వెంకన్న పిలుపునిచ్చారు.



# మత్స్యకారుల సంక్షేమమే ప్రభుత్వం ధ్యేయం

### అనగాని సత్య ప్రసాద్





**బాపట్ల -నవభూమి :** బాపట్ల మత్స్యకారుల సంక్షేమ కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్ అన్నారు. శనివారం రేపల్లె నియోజకవర్గం నిజాంపట్నం మండలం కొత్తపాలెం ఫిష్ లాండింగ్ సెంటర్ వద్ద మత్స్యకారుల వేట నిషేధ భృతి పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి మాట్లాడుతూ మత్స్యకారులు ప్రాణాల సైతం లెక్కచేయకుండా కష్టపడి జీవిస్తూ ఉంటారని ఆయన అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అభివృద్ధి సంక్షేమాన్ని రెండు కళ్ళుగా భావించి అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తున్నారని ఆయన చెప్పారు. ఎన్నికల సమయంలో మత్స్యకారులకు ముఖ్యమంత్రి ఇచ్చిన హామీల మేరకు మత్స్యకారుల వేట నిషేధ వృత్తిని రాష్ట్ర వ్యాప్తంగా ఈ రోజు పంపిణీ చేయడానికి చర్యలు తీసుకు న్నారని ఆయన అన్నారు. మత్స్యకారులకు అవసరమైన వలలు, బోట్లు, మోటార్ సైకిళ్ల వాహనాలను సబ్సిడీ క్రింద మంజూరు చేయడం జరిగిందని ఆయన చెప్పారు. సముద్రంలో చేపలు పొదుగు కాలంలో మత్స్యకారులకు పని లేని కారణంగా వారి జీవనోపాధి దెబ్బతి నకుండా నిషేధ కాలంలో ఏప్రిల్ 15 నుండి జూన్ 16వ తేదీ వరకు 61 రోజుల పాటు వేట నిషేధ కాలంగా ప్రభుత్వం ప్రకటించడం జరిగిందని ఆయన చెప్పారు. సముద్రంలో వేటకు వెళ్లకుండా మత్స్యకారులకు 61 రోజులకు కలిపి 20 వేల రూపాయలు ప్రభుత్వం ఇస్తుందని ఆయన తెలియ జేశారు. ఆక్వా రంగాన్ని అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటుందని ఆయన చెప్పారు. నిజాంపట్నం దుండి ప్రాంతాన్ని టూరిజం కేంద్రంగా ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకుంటామని మంత్రి చెప్పారు. ప్రభుత్వం ఇచ్చిన హామీల మేరకు ప్రతినెల పెన్షన్లు 1వ తేదీన లబ్ధిదారుల ఇంటికెళ్లి ఉద్యోగులు పంపిణీ చేయడం జరుగుతుందని ఆయన చెప్పారు. మహిళలకు సంవత్సరానికి 3 ఉచిత గ్యాస్ సిలిండర్లను పంపిణీ చేయడం జరుగు తుందని ఆయన అన్నారు. కొత్తపాలెం గ్రామంలో అన్న క్యాంటీన్ ను ఏర్పాటు చేయడం తీసు కుంటామన్నారు. కొత్తపాలెం గ్రామంలో జెట్టిను అభివృద్ధి చేయడానికి చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు. కొత్తపాలెం గ్రామంలో మత్స్యకా రులకు వైద్యసహాయం అందించడానికి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఏర్పాటు చేయడానికి త్వరలో చర్యలు తీసుకుంటా మని ఆయన చెప్పారు. కొత్తపాలెం గ్రామంలో మంద బయలు పోరంబోకు భూముల్లో గృహాలు నిర్మించుకున్న వారికి త్వరలో నివేశ స్థల పట్టాలు పంపిణీ చేస్తామని ఆయన సందర్భంగా చెప్పారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి మాట్లాడుతూ మత్స్యకారులు వేట నిషేధ కాలం భృతిని సద్వినియోగం చేసు కోవాలని ఆయన చెప్పారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మత్స్యకార వేట నిషేధకాల భృతిని శ్రీకాకుళంజిల్లా ఎచ్చెర్ల నుండి ప్రారంభిస్తు న్నారని ఆయన చెప్పారు. సముద్రంలో మత్స్యకారుల వేట నిషేధ కాలంరెండు నెలలు ప్రభుత్వం ప్రకటించిందని ఆయన చెప్పారు. సముద్రంలో చేపలు గుడ్లు పొదుగు కాలంగా ప్రభుత్వం ప్రకటించిందని ఈ సందర్భంగా మత్స్యకారులు ఎవరు కూడా సముద్రంలో వేటకు వెళ్ళకూడదని ఈ సందర్భంగా చెప్పారు. ప్రభుత్వం మత్స్యకారుల కుటుంబాలకు రెండు నెలల కాలానికి 20వేల రూపాయలు వంతున ఇస్తుందని ఆయన చెప్పారు. నిజం పట్నంలో ఫిషింగ్ హార్బర్ ను అభివృద్ధి పనులు జరుగు తున్నాయని ఆయన అన్నారు. నిజాంపట్నం మడ అడవుల ప్రాంతాలను పర్యాటక కేంద్రంగా తయారు చేయడానికి చర్యలు తీసు కుంటామని ఆయన చెప్పారు. కొత్తపాలెం గ్రామంలో 300 ఎకరాల మంద బయలుఫోరంబోకు భూములు ఉన్నా యనివాటిని పరి శీలించడానికి బృందాలను ఏర్పాటు చేస్తామని ఆయన చెప్పారు. కొత్తపాలెం గ్రామంలో వ్యాన్ పిక్ ల్యాండ్ లేని భూము లను 22( ఏ) నుండి తొలగించడానికి తీసుకుంటామని ఆయన చెప్పారు. ఈ సందర్భంగా బాపట్ల జిల్లాకు చెందిన 12వేల671 మంది మత్స్యకారులకు 25 కోట్ల 34 లక్షల 20వేల రూపాయల మెగా చెక్కును లబ్ధిదారుల కు రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్యశాఖ అధికారి శ్రీనివాస్ నాయక్ ,జిల్లా పంచాయతీ అధికారి ప్రభాకర్ ,జిల్లాపౌర సరఫరాలశాఖ అధికారి విలియమ్స్, జిల్లాగ్రామీణ అభి వృద్ధిశాఖ ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీనివాసరావు, తదితరులు పాల్గొ న్నారు.

## పంట కాల్వల మరమ్మతులు, పునరుద్ధరణ పనులు వేగంగా పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి



**బాపట్ల - నవభూమి :**జల వనరుల కింద పంట కాల్వల మరమ్మతులు, పునరుద్ధరణ పనులు వేగంగా చేపట్టాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి ఆదేశించారు. డిఆర్‌సిలో ప్రజా ప్రతినిధులు చర్చించిన అంశాలు, తీసుకున్న చర్యలపై శనివారం స్థానిక కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ఆయన సమావేశం నిర్వహించారు. గుంటూరు ఛానల్, నల్లమడ కాల్వల అభివృద్ధి పనులు శరవేగంగా చేపట్టాలని కలెక్టర్ అన్నారు. జిల్లాలోని రైతుల శ్రేయస్సు కొరకు ప్రజా ప్రతినిధులు చర్చించిన అంశాలను అధికారులు పరిగణనలోకి తీసుకోవాలన్నారు. అద్దంకి నియోజకవర్గంలో మంజూరైన పనులు త్వరగా పూర్తి చేయాలన్నారు. గుంటూరు ఛానల్ విస్తరణకు నాలుగు ఎకరాల స్థలం భూ సేకరణ చేయాల్సి ఉందన్నారు. ఇప్పటికే రూ.15 కోట్ల నిధులు మంజూరు కావాలని ప్రభుత్వానికి నివేదిక పంపిన విషయాలపై సమీక్షించారు. మైనర్ కాల్వలపై 119 మరమ్మతు పనులకు రూ.10.68 కోట్లు నిధులు మంజూరయ్యాయన్నారు. ప్రస్తుతం అవన్నీ టెండర్ దశలో ఉన్నాయన్నారు. పంట కాల్వల మరమ్మతు పనులు, పూడికతీత పనులు చేయడానికి ప్రభుత్వం 454 పనులు గుర్తించిందన్నారు. యుద్ధప్రాతిపదిక వాటిని చేపట్టేందుకు రూ.12.59 కోట్లు నిధులు జిల్లాకు మంజూరయ్యాయన్నారు. వరద ప్రభావంతో దెబ్బతిన్న పంట కాల్వలకు తాత్కాలిక మరమ్మతులు చేయడానికి 148 పనులు గుర్తించామన్నారు. రూ.7.75 కోట్ల నిధులు మంజూరయ్యాయన్నారు. ప్రస్తుతం వేసవి నేపథ్యంలో పంట కాల్వలు నీరు లేనందున మరమ్మతు పనులు వేగంగా ప్రారంభించాలన్నారు. వేసవి ముగిసేలోపు ఆ పనులను పూర్తి చేయాలని కలెక్టర్ చెప్పారు. రైతుల ప్రయోజనాలను పరిగణనలోకి తీసుకోవాలన్నారు. అనంతరం వివిధ శాఖల్లో జరుగుతున్న పనులపై ప్రజా ప్రతినిధులు చర్చించిన అంశాలు, అధికారులు తీసుకున్న చర్యల గురించి ఆయన ఆరా తీశారు. ఈ సమావేశంలో సిపిఓ కె శ్రీనివాసరావు, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## బాపట్లలో పోలీసులు ఆకస్మిక తనిఖీలు







**బాపట్ల - నవభూమి :**డిజీ పి, ఎస్పి ఉత్తర్వుల మేరకు శనివారం సాయంత్రం 4 గంటల నుండి 6 గంటల వరకు ఎన్ఫోర్స్మెంట్ వర్క్ కండక్ట్ చేయడం జరుగుతూ ఉన్నది ... అందులో భాగంగా ఏకకాలంలో బాపట్ల పట్టణంలోని రైల్వే స్టేషన్ , ఓల్డ్ బస్టాండ్ ఏరియా , చీల్ రోడ్ సెంటర్, లాడ్జిలు, హెూటల్స్ రెస్టారెంట్లు నందు ఆకస్మిక తనిఖీలు చేయడం జరిగింది.. ఈ ఆకస్మిక తనిఖీలలో బాపట్ల టౌన్ సీఐ రాంబాబు ఎస్సైలు విజయ్ కుమార్ ,చంద్రావతి , సిబ్బంది పాల్గొన్నారు.

# ట్రిపుల్ ఐటీ ప్రవేశాలకు వేళాయే!

**ఎచ్చెర్ల- నవభూమి :**ఆరేళ్ల కోర్సు.. సీటు వచ్చిందంటే చాలు.. ఉజ్వల భవిత పొందవచ్చు. ప్లస్ 2(పీయూసీ రెండేళ్లు), ఇంజనీరింగ్ నాలుగేళ్ల కోర్సు పూర్తిచేసి ఎంచక్కా అటు నుంచి అటే ఉద్యోగంలో చేరే అద్భుత అవకాశం. ఇదీ ట్రిపుల్ ఐటీ ప్రత్యేకత. అందుకే ఈ కోర్సులో చేరేందుకు చాలామంది విద్యార్థులు ఇష్టపడుతుంటారు. ఇటీవల పదో తరగతి ఫలితాలు వెల్లడైన వేళ.. ట్రిపుల్ ఐటీ ప్రవేశాలకు రంగం సిద్ధమైంది. మన రాష్ట్రంలో రాజీవ్‌గాంధీ యూనివర్సిటీ ఆఫ్ నాలెడ్జ్ టెక్నాలజీ(ఆర్జీయూకేటీ) పరిధిలో శ్రీకాకుళం(ఎచ్చెర్లలోని ఎస్.ఎం.పురం), నూజివీడు, ఒంగోలు, ఇడుపులపాయ(ఆర్‌కే వ్యాలీ)లో ట్రిపుల్ ఐటీ క్యాంపస్‌లు ఉన్నాయి. ఈ క్యాంపస్‌ల్లో అడ్మిషన్లకు ఆర్జీయూకేటీ ఈ నెల 24న నోటిఫికేషన్ జారీ చేసింది. ఈ మేరకు ఈ నెల 27 నుంచి మే 20వ తేదీలోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరిస్తారు. పదో తరగతిలో మార్కులు, రిజర్వేషన్ ప్రాతిపదికన మెరిట్ జాబితాను రూపొందించి.. కౌన్సెలింగ్ నిర్వహించి సీట్లను కేటాయిస్తారు.గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ప్రత్యేకంగ్రామీణ ప్రాంత విద్యార్థులకు సాంకేతిక విద్యను అందించేందుకు ట్రిపుల్ ఐటీలను ప్రారంభించారు. తొలుత నూజివీడు, ఇడుపులపాయలో ట్రిపుల్ ఐటీలు ఉండేవి. రాష్ట్ర విభజన తర్వాత టీడీపీ ప్రభుత్వ హయాంలో శ్రీకాకుళం, ఒంగోలులో 9ఏళ్ల కిందట ట్రిపుల్ ఐటీలను ప్రారంభించారు. ఇందులో సీటు పొందే ప్రతి విద్యార్థికి మంచి భవిష్యత్ ఉంటుందనడంలో సందేహంలేదు. క్యాంపస్ నుంచే బహుళ జాతి కంపెనీల్లోకి ఉద్యోగాల్లోకి వెళ్లే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు.ఇవీ అర్హతలు పదోతరగతి లేదా తత్సమాన పరీక్షలో 2024-25 విద్యా సంవత్సరంలో రెగ్యులర్ విద్యార్థులుగా తొలి ప్రయత్నంలో ఉత్తీర్ణులైన వారు దరఖాస్తు చేసేందుకు అర్హులు. ఓసీ, ఈడబ్ల్యూఎస్, బీసీ విద్యార్థులు రూ.300, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు రూ.200 దరఖాస్తు రుసుం చెల్లించాలి. మొత్తం సీట్లలో 85శాతం లోకల్ విద్యార్థులకు(ఆంధ్రప్రదేశ్), 15 శాతం ఓపెన్ సీట్లు ఏపీ, తెలంగాణ విద్యార్థులకు కేటాయిస్తారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన విద్యార్థులకు పదోతరగతి మార్కులకు 0.4 గ్రేస్ పాయింట్లను అదనంగా కేటాయిస్తారు. మరిన్ని వివరాలకు డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ డాట్ ఆర్జీయూకేటీ డాట్ ఇన్ వెబ్‌సైట్‌ను సంప్రదించాలి.జూన్ 5న ఎంపిక జాబితా ఆర్జీయూకేటీ పరిధిలో ట్రిపుల్ ఐటీలో సీటుకు ఎంపికైన అభ్యర్థుల జాబితా జూన్ 5న ప్రకటిస్తారు. జూన్ 11 నుంచి 17 వరకు సర్టిఫికెట్ల పరిశీలన, కౌన్సెలింగ్ నిర్వహిస్తారు. జూన్ 30 నుంచి తరగతులు ప్రారంభమవుతాయి. నూజివీడు క్యాంపస్‌లో పీహెచ్‌సీ, క్యాప్, ఎన్‌సీసీ, స్పోర్ట్స్, స్కౌట్స్ అభ్యర్థుల సర్టిఫికెట్లను పరిశీలిస్తారు. ఒక్కో క్యాంపస్‌లో వెయ్యి సీట్లు, అదనంగా ఈడబ్ల్యూఎస్ కింద మరో 100 సీట్లు ఉంటాయి. మొత్తం ఆర్జీయూకేటీ పరిధిలోని నాలుగు క్యాంపస్‌ల్లో 4,400 సీట్లను భర్తీ చేస్తారు. పీయూసీకి ఏడాదికి ట్యూషన్ ఫీజు రూ.45 వేలు, ఇంజనీరింగ్‌కు ఏడాదికి రూ.50 వేలుగా నిర్ణయించారు. తెలుగేతర రాష్ట్రాల వారికి 25 శాతం సూపర్ న్యూమరీ సీట్లు అందుబాటులో ఉంటాయి. ఈ అభ్యర్థులు ఏడాదికి ట్యూషన్ ఫీజు రూ.1.50 లక్షలు చెల్లించాలి.కోర్సులివేజిట్రిపుల్ ఐటీలో కంప్యూటర్ సైన్స్, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్, ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్, సివిల్ ఇంజనీరింగ్, మెకానికల్ ఇంజనీరింగ్ కోర్సులు ఉన్నాయి.

నవభూమి
www.navabhoomi.in
9 విజయవాడ
ఆదివారం
27,ఏప్రిల్ 2025

# వేసవి కాలం వచ్చేసింది . . పోలీసులు విజ్ఞప్తి దొంగలతో జాగ్రత్త . . !



**కాశినాయన ఏప్రిల్ 26 ( నవ భూమి ) :**వేసవికాలం , పాఠశాలలో కళాశాలలో సెలవులు ఇస్తే ఇంటికి తాళం వేసి ఊర్లకు వెళదామనుకుంటున్నారా . . అవుతే మీ విలువైన వస్తువులు జాగ్రత్త . దొంగలు వాటిని మాయం చేయవచ్చు , రాత్రి సమయంలో గ్రామాలలో ని ప్రజలు రాత్రి సమయంలో మేడ మీద పడుకుంటున్నారా. అయితే మీ ఇంటి తాళం తీసి దొంగలు తెల్లవారేసరికి మీ విలువైన వస్తువులను అపరహించవచ్చు . ఎందుకంటే వేసవికాలం దొంగతనాలకు అనువైన సమయమని కాబట్టి కనీస జాగ్రత్తలు పాటిస్తే దొంగతనాలు నివారించవచ్చని పోలీసులు చెబుతున్నారు. కడప జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మెరకు , పోరుమామిళ్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసులు సూచనలు మేరకు కలసపాడు ఎస్సై తిమోతి ఆధ్వర్యంలో శనివారం మండలంలోని అన్ని గ్రామాలలోను ప్రజలకు వేసవికాలంలో రాత్రి సమయంలో దొంగతనం జరిగే అవకాశం ఉన్నందున ముందస్తుగా ప్రజలు జాగ్రత్తలు పాటించాలని , ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది. ఇంట్లో నిద్రించే ముందుకు అసౌకర్యంగా భావిస్తుంటారు కొంతమంది దీంతో ఎక్కువగా ఇంటి ఆవరణంలోని మేడ పైన నిద్రించేందుకు ఇష్టపడతారు. ఇలాంటి రోజులలో ప్రజలు కనీస పోలీసులు సూచిస్తున్నారు. ఎక్కడికైనా ఊరికి వెళ్తే తమ పక్కన అన్న వారికి సమాచారం చెప్పి వెళ్లాలన్నారు. తమ గ్రామాలలో కొత్త వ్యక్తులు కానీ , అనుమానాస్పద వ్యక్తులు కనిపించినట్లు అవుతే వెంటనే పోలీసులకు సమాచారం తెలపాలన్నారు ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు

## బోడసకుర్రులో మంచినీటి ట్యాంకును ప్రారంభించిన ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు




**అమలాపురం ఏప్రిల్26.( నవభూమి ప్రతినిధి):**త్రాగు నీటి సమస్య తలెత్తకుండా అందరికి మంచినీటిని అందించాలనే తపనతో పనిచేస్తున్నట్టు అమలాపురం శాసనసభ్యులు అయితాబత్తుల ఆనందరావు అన్నారు. అల్లవరం మండలం బోడసకుర్రులో మంనినీటి టాంక్ ను శనివారం ప్రారంభించారు .. నియోజకవర్గంలో అన్నిగ్రామాల లో మంచినీటి సమస్య లేకుండా పనులు చేపట్టడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ దెంతుకూరి సత్తిబాబు రాజు. రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ కడలి వెంకటేశ్వరరావు. శ్రీమతి రొక్కాల విజయలక్ష్మి, చింతా శ్రీను ముత్యాల బాబీ. పచ్చిమాల ఏడుకొండలు కైరాం రాము ఈతకోట నాగేశ్వరరావు కోపనాతి తాతాజీ .కాకిలేటి సూరిబాబు మట్టపర్తి బాబాయిలు దొమ్మేటి రాజు దొమ్మేటి రాధాకృష్ణ.ఒల్లేటి పరమేష్ చింతా శ్రీను రోళ్ళ శ్రీను కూటమి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బాపట్లలో ఏపీయూడబ్ల్యూజే ఆద్వర్యంలో నిరసన




**బాపట్ల - నవభూమి :** జమ్మూకశ్మీర్‌లోని అనంత్‌నాగ్ జిల్లా పహల్గాం పట్టణ సమీపంలో పర్యాటకులే లక్ష్యంగా ఉగ్రవాదులు దాడికి తెగబడడటం బాధకరం అని ఏపీయూడబ్ల్యూజే జిల్లా కార్యదర్శి గొర్ల శ్రీనివాసరావు (మేధ శ్రీను) తెలిపారు. ఏపీయూడబ్ల్యూజే ఆద్వర్యంలో బాపట్ల జిల్లా కేంద్రంలో అంబేద్కర్ సర్కిల్‌లో క్యాండిల్ వెలిగించి నిరసన తెలిపి మృతులకు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూతల స్వర్గం కశ్మీర్ సందర్శనకు వచ్చిన వారిపై దాడి చేసి ప్రాణాలను బలిగొనడం పిరికి పందల చర్య అని మండిపడ్డారు.దాడి చేసిన ముష్కరులను వదిలిపెట్టొద్దని వేటాడి, వెంటాడి హతమార్చాలని భారత ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఉగ్రవాదం నశించాలి శాంతి నెలకొనాలని అందకూ ప్రతి ఒక్కరూ ఐక్యంగా పహల్గాం ఘటనను ఖండిచాలని ఆయన ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో కత్తి రాజు, కాండు సురేష్, బాబు, నాగేశ్వరరావు, రవితేజ, కాగిత ప్రశాంత్, వేణు తదితరులున్నారు.

## భర్త ప్రోత్సహాంతో బ్యాంకు ఉద్యోగం



**బాపట్ల - నవభూమి :**భర్త ప్రోత్సహాంతో కష్టపడి చదువు బ్యాంక్ ఉద్యోగం సాధించానని బాపట్ల మండలం కొండుబోట్లవారి పాలెం ఎస్సీ కాలనీకి చెందిన మహిళా తెలిపారు. కొండుబొట్ల వారి పాలెం ఎస్సీ కాలనీకి చెందిన ఏఆర్ కానిస్టేబుల్ జంగం కిరణ్ సతీమణి కూరపాటి రోషిని బిటెక్ వరకు చిదివి వివాహ అనంతరం కుటుంబ పోషణ చేసుకుంటూ ఇటీవల రాసిన ప్రభుత్వ సెక్టార్ బ్యాంకు పరీక్షలో ఉత్తీర్ణత సాధించి ఉద్యోగానికి ఎంపికైయ్యారు. అనంతరం ఆమె మాట్లాడుతూ తన భర్త నిత్యం ప్రోత్సహించేవాడని ప్రతి విషయంలో నాకు తొడుగా ఉన్నాడని చెప్పారు. కొండబట్లవారిపాలెం ఎస్సీ కాలనీలో 50 సంవత్సరాల నుంచి నేటి వరకు ఏ ఒక్కరికి బ్యాంకు ఉద్యోగం వచ్చిన దాఖలు లేవన్నారు. కష్టపడి చదివి ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొనే నేడు ప్రభుత్వ బ్యాంక్ ఉద్యోగానికి ఎంపక కావటం సంతోషంగా ఉందన్నారు.రోషిని ప్రభుత్వ బ్యాంక్ ఉద్యోగిగా ఎంపికవటంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## కల్లాలు ఖాళీ.. ఖాతాలు నిండె

**పెంటపాడు-నవభూమి:**జిల్లాలో ధాన్యం కొను గోళ్లు జోరుగా సాగుతున్నాయి. 261 కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యాన్ని రైతుల నుంచి సేకరిస్తున్నారు. వాతావరణం అనుకూలించ డంతో కల్లాల నుంచి నేరుగా ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తరలిస్తు న్నారు. వారం రోజుల క్రితం మబ్బులు, చిరుజల్లులతో రైతులు ఆందోళన చెందారు. సరిపడా సంచులు కూడా అందుబాటులో ఉన్నాయి. ఐదేళ్లుగా ధాన్యం అమ్మకాలలో ఇబ్బందులు ఎదుర్కొన్న రైతులు ప్రస్తుతం సాఫీగా అమ్మకం సాగిస్తున్నారు. కల్లాల్లో ధాన్యం వెంటనే అమ్మకానికి వెళ్లడంతో పాటు ఆన్‌లైన్‌లో నమోదైన 24 నుంచి 48 గంటల వ్యవధిలో రైతుల ఖాతాలో సొమ్ము జమ అవు తోంది. చాలామందికి నాలుగు లేక ఐదు గంటల్లోనే నగదు జమ అవు తుందని రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. జిల్లా పౌర సరఫరాల మేనేజర్ టి.శివరామప్రసాద్ క్షేత్రస్థాయిలో పర్యటించి రైతులతో నేరుగా మాట్లాడుతున్నారు. సకాలంలో సొమ్ములు జమ అవుతున్నాయా, సంచులు, ట్రక్ షీట్ ఇబ్బందులపై ఆరా తీస్తున్నా రు. ధాన్యం అమ్మకాలలో రైతులకు ఇబ్బందులు లేకుండా చూడా లంటూ సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.2,07,721 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు వాతావరణం అనుకూలించడంతో అధికారులు నిత్యం క్షేత్రస్థాయి పర్యటనలతో తేమశాతం 17 వచ్చేలా చూసి అమ్మకాలు జరుపుకోవా లని రైతులకు అవగాహన కల్పిస్తున్నారు. ప్రభుత్వం ఏర్పాటుచేసిన 261 ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా రైతులు జోరుగా అమ్మకాలు జరుపుతున్నారు.

# స్కూటర్ క్లూతో ఛేదన దశకు పోలీసులు

**ఒంగోలు-నవభూమి: :**ఇసుక, లిక్కర్, రేషన్ మాఫియాలే టీడీపీ యువ నాయకుడు ముప్పవరపు వీరయ్యచౌదరి హత్యకు కారణమని తెలుస్తోంది. తాజా పోలీసు దర్యాప్తులో ఆ విషయం వెల్లడైనట్లు సమాచారం. హంతకులు ఉపయోగించిన స్కూటీ దొరకడంతో కేసు మిస్టరీ వీడిపోయే దశకు చేరింది. స్కూటీ క్లూతో శుక్రవారం మధ్యాహ్నం నుంచి పోలీసులు శరవేగంగా కదిలారు. హత్యకు కుట్రదారులను, పాత్రధారులను గుర్తించే విషయంలో ముందడుగు వేశారు. అప్పటికే అదు పులో ఉన్న అనుమానితులతోపాటు మరి కొందరిని శుక్రవారం మధ్యాహ్నం, రాత్రి అదుపులోకి తీసుకుని దర్యాప్తును వేగవంతం చేశారు. మరోవైపు హైదరాబాద్‌లో సైతం ఒకరిద్దరు అనుమానితులను అదుపులోకి తీసుకుని ఒంగోలుకు తరలిస్తున్నారు. కుట్రదారులు, స్థానిక పాత్రధారులపై ఒక అవగాహనకు వచ్చిన పోలీసులు పరా రీలో ఉన్న కిరాయి హంతకుల కోసం గాలింపును ముమ్మరం చేశారు. గత మంగళవారం రాత్రి వీరయ్య హత్యకు గురికాగా సరైన క్లూ దొరక్క పోలీసులు సత మతమవుతున్న విషయం విదితమే. దర్యాప్తులో భాగంగా రాజకీయ, వ్యాపార అంశాలపై దృష్టి సారించారు. తాజా సమాచారం మేరకు రేషన్, లిక్కర్, ఇసుక వ్యవహారాల్లో విభేదాలే వీరయ్య హత్యకు కారణమని పోలీసులు భావిస్తున్నారు. వీరయ్య హత్యకు గురైన వెంటనే ఆయన స్వగ్రామమైన అమ్మనబ్రోలుకు చెందిన రాజకీయ విరోధితోపాటు మరికొందరిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మరుసటిరోజు అదే మండలానికి చెందిన మరో రౌడీషీటర్‌ను కూడా అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టారు. ఎలాంటి క్లూ దొరక్కపోవడంతో వ్యాపార లావాదేవీలపై కూడా దర్యాప్తు ముమ్మరం చేశారు. ఈనేపథ్యంలో శుక్రవారం చీమకుర్తికి సమీపంలోని బైపాస్ కూడలి వద్ద రక్తపు మరకలు పడి ఉన్న స్కూటీని స్థానికులు గుర్తించారు. ఒకరు ఇచ్చిన సమాచారంతో పోలీసులు అక్కడికి వెళ్లారు. స్కూటీని స్వాధీనం చేసుకున్నారు. దర్యాప్తులో ఇది కీలకంగా మారింది. దాని ఆధారంగా అనేక అంశాలు వెలుగులోకి వచ్చాయి.గ్రామస్థుల పాత్ర ఉన్నట్లు గుర్తింపుదర్యాప్తులో భాగంగా అప్పటికే అదుపులో ఉన్న అమ్మనబ్రోలుకు చెందిన యువకుడి పాత్ర ఉండవచ్చన్న అనుమానంతో విచారణ కొనసాగించారు. పోలీసులకు దొరికిన స్కూటీ అతనికి సుపరిచితుడైన ఇసుక వ్యాపారిదిగా వెల్లడైనట్లు తెలిసింది. ఈయన ఒంగోలు అన్నవరప్పాడు ప్రాంతానికి చెందినవ్యక్తి. గతంలో అమ్మనబ్రోలుకు చెందిన యువకుడికి గ్రావెల్, ఇసుక రవాణా చేసే లారీలు ఉండేవని అప్పటి నుంచి ఇసుక వ్యాపారితో సత్సంబంధాలు ఉన్నాయని పోలీసులు గుర్తించినట్లు తెలిసింది. వెంటనే ఇసుక వ్యాపారికోసం పోలీసులు గాలింపు చేపట్టగా అతను అజ్ఞాతంలో ఉన్నట్లు వెల్లడైంది. మరోవైపు అమ్మనబ్రోలులో ఆది నుంచి వీరయ్యతో శతృత్వం ఉన్న



మరికొందరిని కూడా అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. మాఫియా పాత్ర తోడైందా?నిందితులకు నాగులుప్పలపాడు మండలంలో వీరయ్యకు రాజకీయ విరోధిగా ఉండి రేషన్ మాఫియా చేస్తున్న రౌడీషీటర్ సహకారం కూడా లభించిందన్న అంశంపై పోలీసులు మరోసారి విచారణ చేపట్టారు. ఇటు గ్రామంలోని విరోధులతోపాటు ఒంగోలులో ఇసుక వ్యాపారి లాంటి వారి సహకారం వెల్లడవడంతో అదే తరహాలో హతుడు వీరయ్యకు రాజకీయ విరోధిగా ఉన్న రేషన్ మాఫియా డాన్ పాత్రను కూడా పరిగణనలోకి తీసుకుని అనేక అంశాలను రాబడుతున్నట్లు సమాచారం. ఇసుక, రేషన్ మాఫియాల మధ్య గత కొద్దిరోజులుగా జరుగుతున్న సంభాషణలను పసిగట్టేందుకు కాల్ డేటాను కూడా పరిశీలించారు. వారందరి మధ్య వందల ఫోన్‌కాల్స్ నమోదైనట్లు కూడా పోలీసులు గుర్తించినట్లు తెలిసింది.ఆర్థిక సహకారంపై ఆరా ప్రాథమిక సమాచారం తేటతెల్లమవడంతో ఈ హత్యకు సంబంధించి ఆర్థిక సహకారం ఎవరైనా ఇచ్చారా అన్న అంశంపై కూడా పోలీసులు దృష్టి సారించారు. నలుగురిలో ఇద్దరు కిరాయి హంతకులైనట్లు పోలీసులు బలంగా నమ్ముతున్నారు. రాత్రి 7.40 కల్లా హత్య చేసిన వారు 8 గంటలకల్లా స్కూటీపై చీమకుర్తి బైపాస్ వద్దకు చేరుకున్నారు. స్కూటీని అక్కడ వదిలి బస్‌లో ఇతర ప్రాంతానికి వెళ్లినట్లు ప్రాథమికంగా గుర్తించారు. అందులో ఇద్దరు విజయవాడ నుంచి వెళ్తున్న కనిగిరి బస్ ఎక్కి కనిగిరిలో దిగారని అక్కడి నుంచి వేరే ప్రాంతాలకు వెళ్లారని నిర్ధారించుకున్నారు. ఆ ఇద్దరినీ కిరాయి హంతకులుగా భావించి వారికోసం ప్రత్యేక బృందాలను రంగంలోకి దింపారు. ఇటు కిరాయి హంతకులకు, ఇతర అవసరాలకు పెద్దమొత్తంలో డబ్బు వెచ్చించినట్లు గుర్తించిన పోలీసులు ఆర్థిక సహకారం ఎవరు ఇచ్చి ఉంటారన్న కోణంలో మరో దర్యాప్తు చేపట్టారు. అదే మండలానికి చెంది హైదరాబాద్‌లో ఉంటున్న ఒక సంపన్నుడి సహకారం కూడా ఉండి ఉండవచ్చన్న అనుమానంతో పోలీసులు హైదరాబాద్‌లో కూడా దర్యాప్తు చేపట్టారు. స్థానికంగా వీరయ్యతో ఉన్న వైషమ్యాలను దృష్టిలో ఉంచుకుని ఆ వైపు నుంచి దర్యాప్తు చేస్తున్నారు. ఇదేసమయంలో కొద్దిరోజులుగా అమ్మనబ్రోలు ప్రాంతంలో వీరయ్యకు ప్రమాదం పొంచి ఉందన్న నానుడి కొందరి మధ్య నలిగినట్లుగా పోలీసులు గుర్తించారు. గ్రామానికి సంబంధించిన ఇద్దరు వ్యక్తుల మధ్య జరిగిన సంభాషణ ఆడియోను పోలీసులు రాబట్టుకున్నట్లు కూడా సమాచారం. ఆ కోణంలో అమ్మనబ్రోలుకు చెందిన మరో ఇద్దరిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నట్లు తెలిసింది. సంఘటన జరిగిన రోజు అమ్మనబ్రోలుకు చెందిన యువకుడు, ఇతర అనుమానితులు ఒంగోలులోనే ఉండటం, ఇసుక వ్యాపారి అజ్ఞాతంలోకి వెళ్లడాన్ని పోలీసులు ప్రత్యేకంగా పరిగణనలోకి తీసుకున్నారు. కిరాయి హంతకులను మాట్లాడటం, ఇతర వ్యవహారాలలో ఇసుక వ్యాపారి పాత్ర ఉండవచ్చన్న అనుమానంతో ఒక పోలీసు బృందం దర్యాప్తు చేస్తున్నట్లు తెలిసింది.దశాబ్దకాలం నుంచి వైషమ్యాలుఅమ్మనబ్రోలులో ప్రస్తుత అనుమానితులు యువకుడి కుటుంబం, హతుడు వీరయ్యల మధ్య ఆది నుంచి రాజకీయ వైరం ఉన్నట్లు తెలిసింది. యువకుడి తండ్రి కూడా ఆరంభంలో మాజీ ఎమ్మెల్యే ఈదర హరిబాబు వర్గంలోనే ఉండేవారు. పీఏసీఎస్, పాలకేంద్రం అధ్యక్షుడిగా కూడా పనిచేశారు. ఆ తర్వాత టీడీపీలో వీరయ్యపాత్ర గణనీయంగా పెరిగింది. అప్పటి నుంచి ఇద్దరి మధ్య క్రమేపీ వైషమ్యాలు పెరిగాయి. 2014 నుంచి వీరయ్య గ్రామంలోనే గాక మండల స్థాయిలో టీడీపీ పెత్తనాన్ని అందిపుచ్చుకున్నారు. ఆ కోవలోనే ఉప్పుగుండూరుకు చెందిన రేషన్ మాఫియా నాయకుడు టీడీపీ నుంచి వెళ్లి వైసీపీలో చేరి గత ప్రభుత్వంలో పెత్తనం చెలాయించారు. గ్రామంలోని వీరయ్య వ్యతిరేకులను టీడీపీ పక్కన పెట్టింది. రౌడీషీటర్‌గా ఉన్న వైసీపీ నాయకుడు ఇటీవల టీడీపీలో చేరే ప్రయత్నాలు చేయగా వీరయ్య అడ్డుకున్నారు. అలాగే టీడీపీ అధినాయకత్వంతో వీరయ్యకు పూర్తిసంబంధాలు ఏర్పడ్డాయి. పైగా జిల్లా స్థాయి పదవిని చేపట్టబోతున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఈ దశలో వీరయ్యను హతమార్చడానికి ఇటు రాజకీయ వైషమ్యాలతోపాటు ఆయన ఎదుగుదలపై ఈర్ష్య కూడా కారణమై ఉండవచ్చని పోలీసులు అంచనా వేస్తున్నారు. కాగా అమ్మనబ్రోలుకు చెందిన యువకుడి సతీమణి అమెరికాలో ఉంటారు. గత కొంతకాలంగా తాను కూడా అమెరికా వెళు న్నట్లు ఆయన సన్నిహితులకు చెప్పినట్లు పోలీసులు తెలుసుకున్నారు. శుక్రవారం పోలీసులు పరిశీలన చేయగా ఈనెల 29న యువకుడు అమెరికా వెళ్లేందుకు రంగం సిద్ధం చేసుకున్నట్లు వెల్లడైంది.గ్రామంలో పోలీసు పికెట్‌తాజా సమాచారంతో గ్రామంలో వీరయ్య అభిమానులు ప్రత్యర్థులపై తిరగబడవచ్చన్న అనుమానంతో అమ్మనబ్రోలులోను, ఆ మండలంలోను పోలీసులు పికెట్లు ఏర్పాటు చేశారు. ఎస్పీ స్వయంగా ఆ గ్రామానికి వెళ్లి సమీక్ష చేస్తున్నారు.

### కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మత్స్యకారుల సంక్షేమంనకు

# వారి అభివృద్ధికి తోడ్పడుతుంది

**అమలాపురం . ఏప్రిల్ 26.(నవభూమి ప్రతినిధి) :**కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మత్స్యకారుల సంక్షేమం నకు వారి అభ్యున్న తికి ఇతోధికంగా తోడ్పడుతుందని అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ అన్నారు. శనివారం స్థానిక కలెక్టర్ కార్యాలయం నందు జిల్లాస్థాయిలో మ త్యకారుల సేవ పథకంలో భాగంగా గంగపుత్రులకు వేట నిషేధ కాల భృతి కి సంబందించి ఆర్థిక సహాయాన్ని పంపినీచేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేపల వేట నిషేధ కాలం ఈనెల 15వ తేదీ నుండి జూన్ 14 వరకు ఉందని తద్వారా జీవ నాధారం కోల్పోతున్న జాలర్ల కుటుంబాలకు ప్రభుత్వం రూ.20 వేల చొప్పున రెండు నెలలపాటు జీవనభృతిని అందించారన్నారు వేట నిషేధిత సమయంలో మత్యకార కుటుంబాలు ఇబ్బందులు పడకూడదన్న ఉద్దేశంతో ఒక్కొక్క కుటుం బానికి రూ.20 వేలు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించందన్నారు. కాట్రేనికోన మండలంలో 5,583, మంది, మామిడి కుదురు లో 2,070 మంది, ఐ పోలవరంలో 1,393 మంది, సఖినేటి పల్లిలో 1,356 మంది, అల్లవరం లో 704 మంది ఉప్పలగుప్తం మండలంలో 17 మంది వెరసి 11,123 మంది మత్స్య కార లబ్ధిదా రులు జిల్లా వ్యాప్తంగా రూ.22 కోట్ల 24 లక్షల 60 వేలు మేర లబ్ధిని పొందారన్నారు.మత్యకార ప్రతినిధులు లేవనెత్తిన సమస్యలపై పరిష్కారానికి తగు చర్యలు చేపట్టి మత్స్య కారుల జీవనోపాదులు పెంపు దలకు కృషి చేస్తామన్నారు ముమ్మిడివరం శాసనసభ్య లు ప్రభుత్వ విప్ దాట్ల సుబ్బరాజు మాట్లాడుతూ ఎన్నికల ముందే మత్యకార కుటుంబాలకు రూ.10 వేల సాయాన్ని రూ.20 వేలకు పెంచుతామని ప్రభుత్వం మ్యానిఫెస్టోలో ప్రకటించి ప్రస్తుతం శ్రీకాకుళం జిల్లా నుండి కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు 2014లో అధికారంలోకి వచ్చిన తమ ప్రభుత్వం మత్యకారులకు వేట నిషేద సమయంలో నగదు రూపంలో సాయం చేయడం ప్రారంభిం చింద న్నారు. ఒక్కొక్క మత్యకార కుటుంబానికి దశల వారీగా వేట నిషేధిత భృతి పెంచుతూ ఇచ్చేదని. దీంతో పాటు వల లు, పడవలు, ఐస్బాక్సులు రాయితీల ద్వారా అందించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు ప్రస్తుతం అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ఆక్వా రంగానికి, మత్యకారుల సంక్షేమానికి పెద్దపీట వేసిందన్నారు గతంలో రూ 10 వేలు ఉన్న నిషేధిత భృతిని రెట్టింపు చేసి అందించడం మంచి పరి ణామమన్నారు. అగ్నికుల క్షత్రియుల అభ్యున్నతికి రాష్ట్ర ప్రభుత్వం




కట్టుబడి ఉన్నదని అదేవిధంగా అమలాపురం ముమ్మిడివరం అసెంబ్లీ నియోజక వర్గాలలో పెర్రీ పాయింట్లు మత్స్యకార పథకాల ద్వారా అభివృద్ధి పరిచి మత్స్య సంపద ను పెంచుతూ మత్స్యకారుల జీవనోపాదులను మెరు గుపరచాలని అధికారులకు సూచించారు. లబ్ధిదారులు ఎంపికలో ఎదురైన 300 యూనిట్లు కరెంటు వాడకం, ఫోర్ వీల్ వాహనం కలిగి ఉం డడం , ఇతర త్రా సమస్యల వల్ల జిల్లాలో 344 మంది అన ర్హులుగా గుర్తించారని, కేవలం డేటా ఎంట్రీ సాంకేతికారణాల తో అర్హత సాధించ లేని వారి ని మరలా అర్హులుగా గుర్తిస్తూ జాబితా ను పునరుద్ధరించా లని సూచించారు. రాష్ట్రం ఆర్థికపరమైన ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ గంగ పుత్రుల సంక్షేమాన్ని కాంక్షించి ఇబ్బంది అయినప్పటికీ జీవన భృతిని పెంచి ఇవ్వడం జరుగుతుందన్నారు. స్థానికశాసనసభ్యులు అయితా బత్తుల ఆనందరా వు మాట్లాడుతూ జిల్లాలో కనీసం రెండు హర్బర్ లను నిర్మించినట్లయితే మత్స్య కారులకు పరి పూర్ణమైన ఉపాధి లభిస్తుందని ఆ దిశగా అధికారులు కృషి చేయాలని సూచించారు. పెర్రీ పాయింట్ల లో మత్స్యకార రాయితీ పథకాలు అమలు చేస్తూ మత్స్య సంపదను పెంచుతూ అగ్నికుల క్షత్రియుల జీవి తాలలో వెలుగులు నింపాలని కోరారు. మత్స్యకారుల పట్ల నిబద్ధతతో రాష్ట్ర ముఖ్యమం త్రి పని చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా జాయిం ట్ కలెక్టర్ టి నిషా%శీ%తి, ఆర్డీవో కే మాధవి, మత్స్యశాఖ జేడీ పీవీ శ్రీనివాసరావు, మ త్స్య కార నాయకుడు నాగిడి నాగేశ్వరరావు, మాజీ శాసనసభ్యులు వివేకానంద, ఎస్సీ కార్పొ రేషన్ డైరెక్టర్ అశోక్, ఎఫ్ డి ఓ గోపాలకృష్ణ మత్స్య కార ప్రతినిధులు పాల్గొ న్నారు.


# ఉగ్రదాడిపై వెల్లువెత్తిన నిరసనలు

**ఒంగోలు-నవభూమి:** పహల్గాం ఉగ్రదాడికి నిరసనగా జిల్లావ్యాప్తంగా నిరసనలు వెల్లువెత్తుతున్నాయి. వివిధ వర్గాల ప్రజలు శుక్రవారం పలుచోట్ల శాంతి ర్యాలీలు, ఉగ్రదాడిలో మృతిచెందిన వారికి నివాళులు, ఇతర రూపాలలో నిరసన కార్యక్రమాలను నిర్వహించారు. కశ్మీర్‌లోని అనంతనాగ్ జిల్లా పహల్గాంలో ఈనెల 22న ఉగ్రవాదులు అక్కడ ప్రకృతి అందాలను చూసేందుకు వచ్చిన పర్యాటకులపై తెగబడి కాల్పులు జరిపిన విషయం విదితమే. అందులో 26మంది మృతి చెందగా మరో 20మందికి గాయాలయ్యాయి. ఉగ్రవాదుల చర్యను ఖండిస్తూ జిల్లాలో పెద్దఎత్తున రెండు రోజులుగా నిరసనలు జరుగుతున్నాయి. శుక్రవారం కూడా జిల్లాలోని వివిధ ప్రాంతాలలో ఉగ్రదాడులను వ్యతిరేకిస్తూ శాంతి ర్యాలీలను విభిన్నవర్గాల ప్రజలు నిర్వహించారు.జనసేన ఆధ్వర్యంలో మానవహారం ఒంగోలులో జనసేన ఆధ్వర్యంలో చర్చిసెంటర్ వద్ద భారీ మానవహారం ఏర్పాటు చేశారు. అంతకుముందు నగరంలో జాతీయ జెండాతో ర్యాలీ నిర్వహించారు. జనసేన నాయకులు షేక్ రియాజ్, కంది రవిశంకర్ తదితరులు పాల్గొన్నారు. జిల్లా కోర్టులో న్యాయవాదులు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. బార్ అసోసియేషన్ ప్రతినిధులు ఎన్.మోహన్‌దాస్, బొడ్డు భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు. సీపీఎం ఆధ్వర్యంలో నగరంలో క్యాండిల్స్‌తో ర్యాలీ చేపట్టారు. మరోవైపు ఉగ్ర దాడులను ఖండిస్తూ జిల్లావ్యాప్తంగా ముస్లింలు నల్లబ్యాడ్జీలు ధరించి



ప్రార్థనలకు హాజరయ్యారు. మార్కాపురం, కంభం, పొదిలిలతోపాటు పలు ఇతర ప్రాంతాలలో శాంతి ర్యాలీలు నిర్వహించారు. పామూరు, మార్కాపురంతోపాటు పలు ఇతర ప్రాంతాలలోనూ జనసేన, వామపక్షాలు నిరసన ర్యాలీలు చేపట్టారు. ఉగ్ర దాడిలో విశాఖకు చెందిన జె.ఎస్.చంద్రమౌళి మృతిచెందిన విషయం విదితమే. ఆయన అంత్యక్రియలు శుక్రవారం విశాఖలో నిర్వహించగా ఆ జిల్లాకు ఇన్‌చార్జ్ మంత్రిగా ఉన్న మన జిల్లాకు చెందిన మంత్రి డాక్టర్ స్వామి పాల్గొన్నారు.

## స్మార్ట్‌సిటీపై ఆశలు !



**ఏలూరు-నవభూమి :**గతంలో టీడీపీ ప్రభుత్వం హయాంలో 2017 ఫిబ్రవరి 8న ఏలూరును స్మార్ట్‌సిటీగా నిర్మిస్తామని ప్రభుత్వం ప్రకటించింది. నాటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రత్యేకశ్రద్ధ కనపరిచి స్మార్ట్‌సిటీగా ఎంపిక చేశారు. రాష్ట్రంలో ఆరు నగరాలను స్మార్ట్ సిటీలుగా ఎంపిక చేసినా ఏలూరు నగరాన్ని పైలెట్ ప్రాజెక్టుగా చేపట్టారు. అనాటి ఎమ్మె ల్యే, దివంగత కోటరామారావు కృషి చేసి ప్రభుత్వం నుంచి అనుమతులు తీసుకొచ్చారు. ఈ ప్రాజెక్టును సీమెన్స్ కన్సారియంకు ప్రభుత్వం అప్పగించింది. దాని భాగస్వామి అయిన షాపూర్‌జీ పల్లోంజి కంపెనీ ఏలూరు నగరంలో పర్యటించి స్మార్ట్‌సిటీగా తయారవ్వా లంటే నగరం ఏఏ అంశాల్లో మెరుగవ్వాలి, దానికి ఎంత ఖర్చవుతుందని సర్వే నిర్వహించారు.స్మార్ట్‌సిటీ నిర్మాణానికి రూ.896.85 కోట్లు ఖర్చవుతాయని అనంతరం పదేళ్ల మెయిటినెన్స్ ఖర్చులు రూ.346.02 కోట్లు ఖర్చవుతాయని మొత్తంగా 1242.87 కోట్లు ఖర్చవుతాయని అంచనాలు తయారు చేశారు. ఈ ప్రతిపాదనలు ఆమోదించి స్విస్ ఛాలెంజ్ పద్ధతిపై పనులు ప్రారంభించి, రెండేళ్లలో స్మార్ట్ సిటీ పనులు పూర్తి చేయాలని షాపూర్‌జీ పల్లోంజి సంస్థను ప్రభుత్వం ఆదేశించింది. అనంతరం 2019లో అనాటి తెలుగుదేశం ప్రభుత్వం రూ.5.86 కోట్లు తమ వాటాగా విడుదల చేసింది. ఈ సొమ్ములో రూ.రెండు కోట్లను ఖర్చు చేసి నగరంలో కొన్ని అభివృద్ధి పనులు చేపట్టారు. ఈలోగా ఈ ఎలక్షన్ కోడ్ వచ్చింది. ఎన్నికల అనంతరం ప్రభుత్వం మారి వైసీపీ అధికారం చేపట్టింది. స్మార్ట్‌సిటీని నిర్మిస్తే టీడీపీ ప్రభుత్వానికి ఎక్కడ పేరువస్తుందోనన్న ఆలోచనతో రివర్స్ టెండరింగ్ పేరుతో షాపూర్‌జీ పల్లోంజి సంస్థ కాంట్రాక్టును నిలుపుదల చేసింది. దీంతో స్మార్ట్‌సిటీపై నగరప్రజలు పెట్టుకున్న ఆశలు గల్లంతయ్యాయి. మరలా టీడీపీ ప్రభుత్వం అ?ధికారంలోకి రావడంతో నగరప్రజల్లో స్మార్ట్‌సిటీపై ఆశలు రేకెత్తుతున్నాయి. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తాను ప్రారంభించిన స్మార్ట్‌సిటీ పనులను తిరిగి ప్రారంభిస్తారని ప్రజలు ఆశలు పెట్టుకున్నారు.

## జిల్లాకు కొత్తగా మంజూరైన వితంతు పింఛన్లు

**ఏలూరు-నవభూమి :**ఎన్నాళ్ల నుంచో ఎదురుచూస్తున్న పింఛన్ దారులకు తాజాగా రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో ఊరట లభించింది. జిల్లాకు సంబంధించి కొత్తగా 3,600 వితంతు పింఛన్లు మంజూరయ్యాయి. వీటిని మే నుంచి లబ్ధిదారులకు అందించనున్నారు. గతంలో దరఖాస్తు చేసుకున్న వారితో పాటు డిసెంబరు నుంచి పింఛన్ పొందుతున్న భర్త మరణిస్తే భార్యకు ఆ పింఛన్‌ను మంజూరు చేయడం వల్ల వితంతు పింఛన్లు జిల్లాకు అధికంగా మంజూరైయ్యాయి. 2023, డిసెంబరు నుంచి 2024 అక్టోబరు వరకు దాదాపు 10 నెలల పాటు వితంతు పించన్ దరఖాస్తులను పరిశీలించి కొత్తవాటిని మంజూరు చేశారు. గత ప్రభుత్వ హయాంలో అర్హులై ఉండి వితంతు పింఛన్ రాని లబ్ధిదారులకు మంజూరు చేశారు. గత ప్రభుత్వ హయాంలో అర్హత ఉన్నా కొంత మందికి పింఛన్లు తొలగించారు. అటువంటి వారికి కూడా మంజూరు చేయాలని బాధిత లబ్ధిదారులు విజ్ఞప్తి చేస్తున్నారు.మరోవైపు జిల్లాలో పీజీఆర్ఎస్‌లో ఇప్పటికీ కొత్త పింఛన్ల కోసం అర్హులైన లబ్ధిదారులు దరఖాస్తులు చేస్తూనే ఉన్నారు. కొత్తవి మంజూరు విషయంలో రాష్ట్ర ప్రభుత్వం మార్గదర్శకాలు విడుదల చేయాల్సి ఉంది.వితంతు పింఛన్లు 71,800జిల్లాలో ఇప్పటివరకు వితంతు పింఛన్ లబ్ధిదారులు 68,200 మంది వరకు ఉన్నారు. ఇప్పుడు తాజాగా రాష్ట్ర ప్రభుత్వం మరో 3,600 మంజూరు చేస్తూ నిర్ణయం తీసుకోవడంతో ఈ సంఖ్య 71,800 వరకు పెరిగింది. కొత్తగా మంజూరు చేసిన వితంతు పింఛన్లు మేనెల నుంచి పంపిణీ చేస్తారు.